# నేటి నిజం

తెలుగు దినపత్రిక

E-mail : netinijam93@gmail.com

website:www.netinijam.com

హైదరాబాద్ శనివారం 28-1-2023 RNI No.52865/93-Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 131 పేజీలు:6 వెల: రూ.1/-


## ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్రవేసిన జమున: సీఎం కేసీఆర్

హైదరాబాద్, జనవరి 27:అలనాటి నటి జమున మృతిపట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం వ్యక్తంచేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జమున జ్ఞాపకాలను సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. ఆమె మరణం సినీ పరిశ్రమకు తీరని లోటన్నారు. వందల చిత్రాల్లో నటించి తెలుగువారి అభిమాన తారగా వెలుగొందారని చెప్పారు. తెలుగుతోపాటు కన్నడ, తమిళ, హిందీ భాషల్లో ఎన్నో వైవిధ్యభరితమైన చిత్రాల్లో నటించి అశేష ప్రేక్షకాభిమానాన్ని పొందారన్నారు. సినీనటిగా కళాసేవకే పరిమితం కాకుండా ఎంపీగా ప్రజాసేవ చేయడం గొప్ప విషయమన్నారు. ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన జమున ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

సీనియర్ నటి జమున కన్నుమూశారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. కాసేపట్లో ఆమె భౌతికకాయాన్ని ఫిల్మ్ చాంబర్‌కు తరలించనున్నారు. మధ్యాహ్నం 3 గంటల వరకు సినీ, రాజకీయ ప్రముఖుల సందర్శనార్థం అక్కడ ఉంచనున్నారు. అనంతరం మహాప్రస్థానంలో జమున అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## సీనియర్ నటి జమున కన్నుమూత



హైదరాబాద్ జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);సీనియర్ నటి జమున కన్నుమూశారు. ఆమె వయస్సు 86.జమున తెలుగు-తమిళం సహా ఇతర దక్షిణ భారత భాషలలో 200 కి పైగా చిత్రాలలో నటించారు. ఆమె హిందీ సినిమాల్లోనూ నటించారు. మిలన్ (1967)లో ఉత్తమ సహాయ నటిగా ఆమె నటనకు ఫిలింఫేర్ అవార్డు గెలుచుకున్నారు. ఇది మూగ మనసులు (1964)కి హిందీ రీమేక్.జమునకు కుమారుడు వంశీ జూలూరి - కుమార్తె స్రవంతి ఉన్నారు. జమున కర్ణాటకలోని హంపిలో జన్మించారు.ఆమె అసలు పేరు జానా బాయి. ఆమె తల్లిదండ్రులు నిప్పింగ్ శ్రీనివాసరావు- కౌసల్యాదేవి. జమున తల్లిదండ్రులు కులాంతర వివాహం చేసుకున్నారు. ఇది ఆ కాలంలో చాలా అరుదు. ఆమె తండ్రి బ్రాహ్మణుడు కాగా.. జమున తల్లి వైశ్య కులానికి చెందిన వారు.స్వగతంలోకి వెళితే...

పాఠశాలలో స్టేజ్ నటిగా కెరీర్ ప్రారంభించిన జమున తన తల్లి ప్రోత్సాహంతో గాత్ర సంగీతం -హార్మోనియం నేర్చుకుంది. డా.గరికిపాటి రాజారావు తను నటించిన 'మా భూమి' అనే స్టేజ్ షో చూసి 1952లో తన 'పుట్టిల్లు' చిత్రంలో నటించే అవకాశం ఇచ్చారు. జమున భర్త జూలూరి రమణరావు గారు యూనివర్సిటీలో జువాలజీ ప్రొఫెసర్ గా పనిచేశారు. ఆమెను 1965లో వివాహం చేసుకున్నారు. భర్త 10 నవంబర్ 2014న 86వ ఏట గుండెపోటుతో మరణించారు. జమున మృతి పట్ల మూవీ ఆర్టిస్టుల సంఘం (మా) సహా తెలుగు సినీ ప్రముఖులు.. పలువురు నాయకులు సంతాపం తెలిపారు.అరుదైన తెలుగు కథానాయిక...

జమున లేదా జమునా రమణారావు (1936 ఆగస్టు 30 - 2023 జనవరి 27) తెలుగు సినిమా నటిగా ఖ్యాతి ఘడించారు. తెలుగు మాతృభాష కాకపోయినా తెలుగునేలలో పెరిగి.. తెలుగు చలన చిత్రసీమలో అరుదైన కథానాయికగా గుర్తింపు పొందారు. ఆ రోజుల్లో సావిత్రిని మించిన అందగత్తెగా జమునకు ఫాలోయింగ్ ఉండేది అంటే అతిశయోక్తి కాదు.జమున 1936 ఆగస్టు 30న హంపీలో పుట్టింది. ఆమె తల్లితండ్రులు నిప్పని శ్రీనివాసరావు కౌసల్యాదేవి. ఆయన ఒక వ్యాపారవేత్త. బాల్యం గడిచింది గుంటూరు జిల్లా దుగ్గిరాలలో. జమునకు ముందుగా నిర్ణయించిన పేరు జనాభాయి. జన్మ నక్షత్రం రీత్యా ఏదైనా నది పేరు ఉండాలని జ్యోతిష్కులు చెప్పడంతో మధ్యలో 'ము' అక్షరం చేర్చి జమునగా మార్చారు. ఉత్తరాదివారు యమునను జమునగా పిలవడంతో ఆమెకు ఆ పేరును అలానే ఉంచారు. సినిమా కోసం ప్రత్యేకంగా ఆమె పేరు మార్చలేదు. సినీనటుడు జగ్గయ్యదీ అదే గ్రామం కావడంతొ జమున కుటుంబానికి జగ్గయ్యతో కొంత పరిచయం ఉంది. సహజంగా బెరుకు అంటూ లేని జమున స్కూలులో చదివేకాలంలో నాటకాలపై ఆకర్షితురాలయ్యింది.తెనాలి సమీపంలోని మండూరు గ్రామంలో 'ఖిల్జీ రాజ్య పతనం' అనే నాటిక ప్రదర్శన కోసం ప్రత్యేకంగా జగ్గయ్య జమునను ఎంపిక చేసుకుని తీసుకువెళ్ళాడు. ఇదే నాటికలో మరో ప్రముఖ నటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు కూడా నటించాడు. నాటకాలలో ఆమె ప్రతిభ నలుమూలలకూ పాకడం వల్ల సినిమా అవకాశాలు ఆమెను వెతుక్కుంటూ వచ్చాయి. బి.వి.రామానందం తీసిన పుట్టిల్లు ఆమె తొలిచిత్రం. ఆ తరువాత అక్కినేని నాగేశ్వరరావు- జగ్గయ్య-నందమూరి తారక రామారావు తదితర నటుల సరసన నాయికగా నటించింది. 200 చిత్రాల కథానాయికగా జమున చరిత్రలో నిలిచారు. అంతకుమించి ప్రతి తెలుగు లోగిళ్లలో జమున వెలుగులు ఎప్పటికీ ప్రసరిస్తూనే ఉంటాయి.

## మహాన్ భారత్ నిర్మిద్దాం.. ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు



హైదరాబాద్, జనవరి 27:దేశంలోని అన్ని వర్గాలు సంతోషంగా ఉండేలా ఒక మహాన్ భారత్ నిర్మిద్దాం అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. సకల మానవాళి సంక్షేమమే బీఆర్ఎస్ స్వప్నం అని ఆయన స్పష్టం చేశారు. దేశ భవిష్యత్ కోసమే బీఆర్ఎస్ ఆవిర్భవించిందని తేల్చిచెప్పారు. ఒడిశా మాజీ సీఎం గిరిధర్ గమాంగ్ బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేసీఆర్ ప్రసంగించారు.

దేశ భవిష్యత్‌ను మార్చే సంకల్పంతోనే బీఆర్ఎస్ పార్టీగా ఆవిర్భవించాం. ఈ మహా సంగ్రామంలోకలిసి వస్తున్న ఒడిశా రాష్ట్ర ప్రజలకు స్వాగతం. నవ నిర్మాణ్ కృషక్ సంఘటన్ కన్వీనర్ అక్షయ్ కుమార్ పార్టీలో చేరడం సంతోషకరం. ఎంతో దూరం నుంచి వ్యయప్రయాసాలకోర్చి వచ్చిన వారందరికి కేసీఆర్ స్వాగతం తెలిపారు. దేశంలోని క్రియాశీల నాయకుల్లో గమాంగ్ ఒకరు. రైతుల తరపున గమాంగ్ అనేక కార్యక్రమాలు చేపట్టారు. గమాంగ్ రాజకీయ జీవితం మచ్చలేనిది. గమాంగ్ చేరిక నాకు వెయ్యి ఏనుగుల బలం లాంటిది అని కేసీఆర్ పేర్కొన్నారు.

అమెరికా, చైనా అభివృద్ధి చెందిన దేశాల కంటే వనరులు ఎక్కువ ఉన్నాయి. కానీ మన దేశం అభివృద్ధి చెందడం లేదు. భారత్ తన లక్ష్యాన్ని మరిచిందని పేర్కొన్నారు. దేశ యువత అమెరికా వెళ్లేందుకు తహతహలాడుతున్నారు. అమెరికా గ్రీన్ కార్డు వస్తే సంబురాలు చేసుకుంటున్నారు. దేశంలో సరిపడా నీళ్లున్నా పొలాలకు మళ్లవు, సరిపడా కరెంట్ ఉన్న చీకట్లు తొలగవు. ప్రభుత్వాలు మారినా రైతులు, కార్మికుల పరిస్థితి మారలేదు. దేశంలో గుణాత్మక మార్పు రావాల్సిన అవసరం ఉందని కేసీఆర్ అన్నారు.

ఎన్నికల్లో గెలవడమే నాయకులకు లక్ష్యంగా మారిందని కేసీఆర్ పేర్కొన్నారు. ఏదో రకంగా ఓట్లు సంపాదించుకోవడమే రివాజుగా మారింది. స్వాతంత్ర్యం ఇచ్చి 75 ఏండ్లు అవుతున్నప్పటికీ తాగడానికి నీళ్లు ఇవ్వట్లేదు. ఒడిశా మహానదిలో ఎంత శాతం నీళ్లను వాడుకుంటున్నా. ఈ 75 ఏండ్లలో మనం ఏం సాధించినట్టు? జాతి, ధర్మం పేరు చెప్పి గెలిచే వారు ఏం చేస్తారు? పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తారు.. కానీ తాగడానికి గుక్కెడు నీళ్లు ఇవ్వరని మండిపడ్డారు కేసీఆర్.రైతులు దేశ రాజధాని సరిహద్దుల్లో 13 నెలల ఉద్యమం ఎందుకు చేశారు. ఇప్పటికీ రైతులకు ఒక భరోసా ఇవ్వలేకపోయింది కేంద్రం. అందుకే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదాన్ని ఎత్తుకున్నది బీఆర్ఎస్. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలను గెలిపించండి.. దేశంలో నీళ్లు, కరెంట్ ఎందుకు రావో నేను చూస్తాను. మనసు పెట్టి పని చేస్తే ఏదైనా సాధ్యమే. తెలంగాణకు అందుకు సాక్ష్యం. తెలంగాణలో సాధ్యమైంది.. దేశమంతటా ఎందుకు సాధ్యం కాదు. తెలంగాణలో ప్రతి ఇంటికి తాగునీరు ఇస్తున్నాం.. దేశమంతా ఎందుకు ఇవ్వలేం. తెలంగాణలో రైతు ఆత్మహత్యలు ఆగిపోయాయి.. వలసలు వాపస్ వస్తున్నాయి. నేను చెప్పేది ధన్ కీ బాత్ కాదు.. మన్ కీ బాత్. కరెంట్‌కు దేశంలో కొదవ లేదు.. 4 లక్షల మెగావాట్ల స్థాపిత విద్యుత్ ఉంది. అన్ని ధరలు పెంచుకుంటూ పోవాలి.. జనం జేబులు కొట్టేయాలనేదే కేంద్రం యావ. పేదోడి కడుపు కొట్టాలి.. ఉన్నోడి జేబులు నింపాలి.. దేశంలో నడుస్తున్నది ఇదే. రైతులు కూడా చట్టసభల్లోకి కూడా రావాలి. రైతులు నాగలి పట్టడమే కాదు.. రాజ్యాంగాన్ని నడిపే నాయకులుగా మారాలన్నారు కేసీఆర్.

## బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న ఒడిశా మాజీ సీఎం గిరిధర్ గమాంగ్



హైదరాబాద్, జనవరి 27: భారత్ రాష్ట్ర సమితికి దేశ వ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తుంది. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్ బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ భవన్‌లో గిరిధర్‌కు సీఎం కేసీఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గిరిధర్‌తో పాటు 12 మంది మాజీ ఎమ్మెల్యేలు, నలుగురు మాజీ ఎంపీలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో హేమ గమాంగ్, జయరాం పాంగి, రామచంద్ర హన్స్‌డా, బృందావన్ మజ్జీ, నబీన్ నంద, రాథా దాస్, భగీరథి సేతి, మయదార్ జేనా ఉన్నారు.

గిరిధర్ గమాంగ్ ఈ నెల 25న బీజేపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన కుమారుడు శిశిర్ గమాంగ్ కూడా బీజేపీకి రాజీనామా చేశారు. 2015లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు.

### 9 పర్యాయాలు పార్లమెంటుకు ఎన్నిక

ఒడిశా రాజకీయాల్లోనే కాదు, దేశ రాజకీయాల్లోనూ గిరిధర్ గమాంగ్‌కు ప్రత్యేకత ఉన్నది. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న గమాంగ్ సొంత రాష్ట్రం నుంచి 9 పర్యాయాలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. 1972 నుంచి 2004 దాకా వరుసగా కోరాపుట్, లక్ష్మీపూర్ స్థానాల నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1999 ఫిబ్రవరి 17 నుంచి డిసెంబర్ 6 వరకు సుమారు 10 నెలలపాటు ఒడిశా ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం వ్యవహారశైలి నచ్చక 2015లో ఆయన బీజేపీలో చేరారు. కాగా, గిరిధర్ సతీమణి హేమ గమాంగ్ 1999లో ఎంపీగా వ్యవహరించారు.

## డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం మోపుతాం : డీజీపీ అంజనీ కుమార్



హైదరాబాద్, జనవరి 27:రాష్ట్రంలో డ్రగ్స్ రవాణా, వాడకంపై ఉక్కుపాదం మోపి డ్రగ్స్ వ్యవస్థను అడ్డుకుంటామని రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ తెలిపారు. హైదరాబాద్ లో శుక్రవారం అన్ని జిల్లాల అధికారులతో ఎన్‌డీపీఎస్ చట్టం, దర్యాప్తు ప్రక్రియపై నిర్వహించిన ఒకరోజు శిక్షణను డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్కోటిక్స్ డ్రగ్స్ ,సైకోట్రోపిక్ పదార్థాలు యువతను పెడదారిన పట్టిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

సమాజంలోని కొన్ని వర్గాలల్లో మాదకద్రవ్య వ్యసనం ప్రబలంగా మారిందని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల రవాణా వ్యవస్థీకృత నేరంగా మారిందని, గొలుసుకట్టు కేసులను విచ్ఛిన్నం చేయడానికి శాస్త్రీయ పద్ధతిలో దర్యాప్తు చేయాలని సూచించారు. మూలాల గమ్యాన్ని గుర్తించి చర్యలు తీసుకున్నప్పుడే డ్రగ్స్‌ను కంట్రోల్ చేయవచ్చని తెలిపారు.

ఎన్‌డీపీఎస్ చట్టంలో నిర్దేశించిన విధానం ప్రకారం డ్రగ్స్ స్వాధీనం సక్రమంగా చేపట్టాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఐడీ ఏడీజీపీ మహేశ్ ఎం భగవత్ మాట్లాడుతూ గత సంవత్సరం తెలంగాణలో 214 మంది నేరస్థులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేశామన్నారు. రెవెన్యూ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ ఎ. రాంగథన్,నార్కొటిక్ సెల్ ఎస్పీ సి.అనసూయ తదితరులు శిక్షణలో పాల్గొన్నారు.

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ - నేషనల్ గైడ్స్ కమిషనర్‌గా ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, జనవరి 27: భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, నేషనల్ గైడ్స్ కమిషనర్‌గా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నియమితులయ్యారు. ఈ మేరకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డైరెక్టర్ రాజ్ కుమార్ కౌషిక్ అధికారికంగా ప్రకటించారు. ఎమ్మెల్సీ కవిత నేషనల్ గైడ్స్ కమిషనర్‌గా ఏడాది కాలం పాటు సేవలందించనున్నారు.

2015 నుండి స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర చీఫ్ కమిషనర్‌గా ఎమ్మెల్సీ కవిత సేవలందిస్తూ, స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో దేశవ్యాప్తంగా విద్యార్థుల భాగస్వామ్యం మరింతగా పెరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

## ఆత్మవిశ్వాసానికి, మహిళా సాధికారతకు ప్రతీక జమున: వెంకయ్య నాయుడు

హైదరాబాద్, జనవరి 27: సీనియర్ నటి జమున మృతిపట్ల మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు విచారం వ్యక్తం చేశారు. వెండితెర సత్యభామగా పేరుగాంచిన ఆమె పోషించిన పాత్రలు ఆత్మవిశ్వాసానికి, మహిళా సాధికారతకు ప్రతీకలుగా ఉండేవని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

సీనియర్ హీరోయిన్ జమున గారు స్వర్గస్తులయ్యారనే వార్త ఎంతో విచారకరమని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. 'ఆవిడ బహుభాషా నటి. మాతృభాష కన్నడం అయినా ఎన్నెన్నో విజయవంతమైన చిత్రాలతో తెలుగువారి మనసుల్లో చెరగని ముద్ర వేశారు. మహానటి సావిత్రి గారితో ఆవిడ అనుబంధం ఎంతో గొప్పది. ఆవిడ కుటుంబానికి నా ప్రగాఢ సంతాపం తెలియచేసుకుంటున్నాను' అని చిరంజీవి ట్వీట్ చేశారు.

విభిన్న పాత్రలతో ప్రేక్షకులను మెప్పించిన ప్రతిభాశాలి జమున అని పవర్‌స్టార్ పవన్ కల్యాన్ అన్నారు. తన నటనతో సత్యభామ పాత్రకు జీవం పోశారని చెప్పారు. జమున మృతిపట్ల ప్రిన్ మహేశ్ బాబు విచారం వ్యక్తం చేశారు.

తెలుగు చిత్ర పరిశ్రమలో 30 ఏండ్లపాటు జమున మహారాణిలా కొనసాగారని జూనియర్ ఎన్టీఆర్ అన్నారు. వైవిధ్యమైన పాత్రలతో మనసుల్లో చెరగని ముద్రవేశారని చెప్పారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాని తెలిపారు. జమున కుటుంబానికి ప్రగాఢ సానుభూతి.

సీనియర్ నటి జమున మృతి పట్ల మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, కొప్పుల ఈశ్వర్ సంతాపం వ్యక్తంచేశారు. వెండితెర సత్యభామగా అందరి హృదయాల్లో పదిలమైన స్థానం సంపాదించుకున్న నటీమణి, రాజకీయ నాయకురాలు అని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## అభివృద్ధి పథంలో తెలంగాణ గ్రామాలు : మంత్రి ఎర్రబెల్లి



వరంగల్, జనవరి 27: తెలంగాణలో గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు . వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ నుంచి ఇనుగుర్తి వరకు12 కోట్లతో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులకు, 20 లక్షలతో చేపట్టిన రెడ్లవాడ గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రూ. 1. 70 లక్షలతో చేపట్టిన రెడ్ల వాడ గ్రామ అంతర్గత సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసి మంత్రి మాట్లాడారు.

తెలంగాణ ఏర్పడ్డ తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో గ్రామాల్లో మంచినీరు, విద్యుత్, రోడ్లు తదితర సమస్యలు పరిష్కారమయ్యాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పర్వతగిరి శివాలయంలో కొనసాగుతున్న పున:ప్రతిష్ట పూజలు

వరంగల్ జిల్లా పర్వతగిరిలో ఎనిమిదివందల నాటి ఏళ్లనాటి పర్వతాల శివాలయంలో విగ్రహాల పునః ప్రతిష్ట కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి.

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, సతీమణి ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు మహాలింగార్చన, పంచామృత అభిషేకాల్లో పాల్గొని శివార్చన చేశారు.

## లోకేష్ పాదయాత్రలో సొమ్మసిల్లి పడిపోయిన నందమూరి తారకరత్న

చిత్తూరు జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర నేడు కుప్పం నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ పాదయాత్రలో పాల్గొన్న నటుడు నందమూరి తారకరత్న అస్వస్థతకు గురయ్యారు. లోకేష్ పాదయాత్రలో నడుస్తూ సొమ్మసిల్లి పడిపోయారు. వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం కుప్పం కేసీ ఆస్పత్రికి తరలించారు. బాలకృష్ణ సైతం ఆసుపత్రికి చేరుకున్నారు. నిన్నటి నుంచి కూడా నారా లోకేష్‌తో పాటు పలు కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. పాదయాత్రలో పెద్ద మొత్తంలో జనం హాజరవడం.. కాస్త తోపులాట జరగడంతో తారకరత్న ఇబ్బందికి గురయినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే తారకరత్న సొమ్మసిల్లి పడిపోయారు.

### చరిత్రలో నేటినిజం



కం॥ స్వరలోకే వివరించుచు
సురలకు గానమ్ము నేర్పు సుశ్లోకునిగా
సరసమువర భారతికే
వరమై వెలుగొందివాడు "పండిట్ జస్రాజ్"!!

( జనవరి 28 పండిట్ జస్రాజ్ జననం..)



-రాధశ్రీ

సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

## ఆబా చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో వికలాంగులకు నిత్యవసర పంపిణీ



హైదరాబాద్ జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆబా చారిటబుల్ ట్రస్ట్, కేకేఎస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉప్పల్ లోని నిత్య నూతన వికలాంగుల ఫౌండేషన్ ఆవరణలో పేదలకు,వికలాంగులకు నిత్యవసర పంపిణీ, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, నిరుపేదలకు మందుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్బంగా ఆబా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్షేక్ సాబీర్ పాషా మాట్లాడుతూ నిరుద్యోగం ఉద్యోగం లేక నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతున్న పలువురు పేదలను గుర్తించి వారికి ఉద్యోగ అవకాశాలను కేకేఎస్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కవిత హీరా నందిని కల్పించనున్నట్లు తెలిపారు.తమ సంస్థల ఆధ్వర్యంలో నిరుపే దలకు నిత్యావసరాలు వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కేకేఎస్ ఫౌండేషన్ సెక్రటరీ ఫ్లోరెన్స్, కే.షీలా,జాఫర్ తోపాటు నిత్య నూతన వికలాంగుల ఫౌండేషన్ చైర్మన్ తేజోమయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగ సుదర్శన్,ఫౌండర్ ప్రెసిడెంట్ బి లక్ష్మి, రేవతి, టి మంజుల, మోహన్ ,కనకలక్ష్మి, మౌనిక, గౌతమి, స్రవంతి, ఉమా, జి కుమార్, అలాగే ఇమ్మాని యేల్ ఆర్ఫనేజ్ చెంగిచెర్ల చెందిన ఫౌండర్ ప్రెసిడెంట్ డి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆబా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మరో 2,391 పోస్టుల భర్తీకి రాష్ట్ర ఆర్థిక శాఖ అనుమతి

హైదరాబాద్ జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ అభ్యర్థులకు మరో శుభవార్త వినిపించింది. మరో 2,391 పోస్టుల భర్తీకి రాష్ట్ర ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ట్వీట్ చేశారు. ఈ ఖాళీ పోస్టులను టీఎస్‌పీఎస్సీ, మెడికల్ హెల్త్ బోర్డు, మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యాసంస్థ భర్తీ చేయనుంది.బీసీ గురుకులాల్లో మొత్తం 1,499 పోస్టులను భర్తీ చేయనున్నారు. ప్రిన్సిపాల్ పోస్టులు 10, డిగ్రీ లెక్చరర్స్ 480, జూనియర్ లెక్చరర్స్ 185, పీజీటీ 235, టీజీటీ 324 పోస్టులను భర్తీ చేయనున్నారు. సమాచార పౌర సంబంధాల శాఖలో 166 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చింది ఆర్థిక శాఖ.

# తెలుగింటి సత్యభామ ఇక లేరు..!

## (తొలి తరం ప్రముఖ సినీ నటి జమున మరణ వార్తకు అశ్రు నివాళిగా)

'గోదారి గట్టుంది/గట్టు మీన చెట్టుంది' అని గట్ల వెంట దూకుతూ పాడినా, 'తీర్థయాత్రలకు కాశీ ప్రయాగ ఏలనో/ప్రేమించిన చెలి చెంత ఉండగా వేరే దైవం ఏలనో' అని అభినయం చేసినా, 'అందాల చెలికాడ/అందుకో నా లేఖ' అంటూ అమాయకత్వ వయ్యారాలు సింగారాలు ఒలకబోసినా ఆమెకు ఆమే సాటి, ఆమెకు వేరెవ్వరైనా పోటీ. తెలుగు వారి ఆడపడుచా భావించిన అలనాటి నటి జమున ఇక లేరు. దశాబ్దాల కాలం తెలుగు వెండి తెరపై అల్లరి పిల్లగా, ఉక్రోషంతో ఊగిపోయా అమాయక మరదలుగా, ఉత్తమ ఇల్లాలుగా, తెలుగు వారింట సత్యభామగా తెరపై వెలుగులు పంచిన ప్రముఖ తొలితరం సినీ కథానాయిక జమున తుది శ్వాస విడిచారనే వార్త తెలుగు వారి హృదయాలను కన్నీటి పర్యంతం చేస్తున్నది.

జానా భాయి జననం:

30 ఆగష్టు 1936న ప్రస్తుత కర్నాటకలోని హంపీలో నిప్పును శ్రీనివాసరావు (బ్రాహ్మణ) కౌసల్యాదేవి(ఆర్య వైశ్య) దంపతులకు జన్మించిన జానా భాయి ప్రఖ్యాత టాలీవుడ్ కథానాయికగా, దర్శకురాలు, రాజకీయ నాయకురాలుగా ప్రతి తెలుగు లోగిళ్లలో నడయాడిన మాట వాస్తవం. చిన్నతనంలోనే (7వ ఏట) తండ్రి వ్యాపార నిమిత్తం గుంటూరు జిల్లా దుగ్గిరాలకు స్థిరనివాసం మార్చడం జరిగింది. దుగ్గిరాలలో పెరిగిన జమున అలనాటి ప్రముఖ నటి సావిత్రి నాటకాలను చూసి ప్రభావితం కావడం, సావిత్రి ప్రోత్సాహంతో సినీ పరిశ్రమకు పరిచయం కావడం జరిగిపోయాయి. కన్నడ మాతృభాష మాట్లాడే జమున పాఠశాల వయస్సులోనే కళాకారిణిగా గుర్తింపు పొందింది. తల్లి ప్రోత్సాహంతో హార్మోనియం, గాత్ర సంగీతం నేర్చుకున్నారు.

### వెండి తెరపై జమున వెలుగులు:

1952లో 'మా భూమి' నాటికలో జమున నటనను చూసిన గరికిపాటి రాజా రావు చొరవతో చలనచిత్ర పరిశ్రమ వైపు అడుగులు వేశారు. తన 16వ ఏటనే 1953లో 'పుట్టిల్లు' సినిమాతో తెలుగు చిత్ర రంగంలో తెరంగేట్రం చేసిన జమున 1955లో 'మిస్సమ్మ', 1964లో ఆదుర్తి వారి 'మూగ మనసులు' సినిమాలతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానం పొందారు. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో 198 సినిమాల్లో నటించిన సహజ నటి జమున ఫిలింఫేర్ అవార్డులు పొందింది. 1964లో విడుదలైన 'మూగ మనుసులు' సినిమాతో జమున నటన తార స్థాయికి చేరింది. ఇదే సినిమాను 'మిలన్' పేరుతో హిందీలో కూడా తీయగా జమున హిందీ ప్రేక్షకులకు పరిచయం అయ్యారు. జమున నటించ మెప్పించిన సినిమాల్లో 'బంగారు పాప', 'దొంగ రాముడు', 'మిస్సమ్మ', 'భూకైలాస్', 'అప్పు చేసి పప్పు కూడు', 'ఇల్లరికం', 'గులేబకావళి కథ', 'గుండమ్మ కథ', 'పూజా ఫలం', 'మూగ మనుసులు', 'రాముడు భీమ్ముడు', 'తోడు నీడ', 'లేత మనుసులు', 'పూల రేగడు', 'రాము', 'ఉండమ్మా బొట్టు పెడతా', 'వందండి కాపురం', 'కలెక్టర్ జానకి', 'శ్రీమంతుడు', 'మూగనోమా', 'బొబ్బిలి యుద్ధం' లాంటి88 తెలుగు సినిమాల్లో నటించిన జమున 27 తమిళ సినిమాలు, 08 కన్నడ సినిమాలు, 11 హిందీ సినిమాల్లో నటించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. అలనాటి తెలుగు చిత్ర పరిశ్రమకు రెండు కళ్ళుగా నిలిచిన ఏయన్ఆర్, యంటీఆర్ సినిమాలల్లో తన అపూర్వ నటనతో వారితో సరిసమానంగా నటనాకౌశలాన్ని ప్రదర్శించిన జమున సినీమతల్లి కూతురుగా మనకు ఎల్లవేళలా గుర్తుంటారు.

### రాజకీయ జీవితం:

1980ల్లో కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయ జీవితం ప్రారంభించిన జమున 9వ లోకసభలో రాజమండ్రి నుంచి యంపీ (1989–91)గా సేవలు అందించారు. 1991లో జరిగిన ఎన్నికల్లో ఓటమితో రాజకీయాలకు దూరమై అటల్ బిహారీ వాజ్‌పాయ్ నాయకత్వంలో భాజపాకు ప్రచారం కూడా చేశారు.

### వ్యక్తిగత జీవితం:

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా సేవలందించిన జూలూరి రమణారావును 1965లో వివాహమాడిన జమునకు హైదరాబాదులో స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు. జమున రమణారావు దంపతులకు ఒక కుమారుడు వంశీ, ఒక కుమార్తె శ్రవంతి ఉన్నారు. 2014లో భర్తను కోల్పోయిన జమున సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. పుట్టినిల్లు కర్నాటక హంపీ అయిన జమున మెట్టినిల్లు హైదరాబాదులో 86వ ఏట వయోభారం, అనారోగ్యంతో హైదరాబాదు నివాసంలో తుది శ్వాస విడిచారు.

### జమునను వరించిన పురస్కారాలు:

ఉత్తమ సహాయ నటిగా ఫిలింఫేర్(1968), దక్షిణ భారత ఫిలింఫేర్ అవార్డు(1972), తమిళనాడు సినీ గౌరవ యంజీఆర్ పురస్కారం (1999), యన్‌టిఆర్ జాతీయ పురస్కారం(2008), కేంద్ర ప్రభుత్వం చేత పద్మభూషన్ (2010), సంతోషం సంస్థ జీవన సాఫల్య పురస్కారం(2019) లాంటి పలు అవార్డులతో పాటుదక్షిణ భారత ప్రేక్షకుల గుండెల్లో అద్భుత నటిగా సుస్థిర స్థానం దక్కించుకున్న జమున జీవితం నేటి యువతకు, ముఖ్యంగా వర్తమాన నటీనటులకు దారి దీపం అవుతుందనడంలో అతిశయోక్తి లేదు. తెలుగు ఆర్టిస్ట్ అసోసియోషన్ సంస్థను నెలకొల్పి 25 ఏండ్లు పలు సేవాకార్యక్రమాలను చేశారు.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# హాథ్ సే హాథ్ జోడో యాత్ర పేరుతో రేవంత్ యాత్ర

## – ఎన్నికల కదనరంగంలో అడుగుపెట్టిన తెలంగాణ కాంగ్రెస్

హైదరాబాద్, జనవరి 27:తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల కదనరంగంలో అడుగుపెట్టింది. మిగతా పార్టీల కంటే ముందుగానే 'హాథ్ సే హాథ్ జోడో యాత్ర' పేరుతో ప్రజలకు దగ్గరవ్వాలని చూస్తోంది. ఈ మేరకు ఈ యాత్రను ప్రారంభించారు. టీపీసీసీ చీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఇప్పుడు ప్రారంభించినా ఫిబ్రవరి 6 నుంచి సీరియస్ గా సాగుతుందని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతానికి అందరూ సహకరించాలని ఇప్పటికే రేవంత్ పార్టీ నాయకులను కోరారు. ఆయన పిలుపునకు స్పందించిన చాలా మంది నేతలు వారి జిల్లాల్లో 'హాథ్ సే హాథ్ జోడో' ను ప్రారంభించారు. ఇక రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట్ మండల మదనపల్లి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి ప్రారంభించారు.'హాథ్ సే హాథ్ జోడో యాత్ర ' 60 రోజుల పాటు సాగనుంది. ఈ యాత్రలో రాష్ట్రంలో ఇంటింటికి ఆయా ప్రాంతాల నాయకులు వెళ్లనున్నారు. వారి సమస్యలను వినతులు స్వీకరించనున్నారు. ఈ వివరాలన్నీ ఎప్పటికప్పుడు టీపీసీసీ కార్యాలయానికి పంపిస్తారు. వీటిని పరిగణలోకి తీసుకొని వచ్చే ఎన్నికల్లో ఆ సమస్యలపై పోరాడనున్నారు. ఇక ఇప్పటికే తాము అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలిస్తామని హామిని ప్రకటించారు. దీంతో కాంగ్రెస్ లో ఎన్నికల వాతావరణం మొదలైనట్లు కనిపిస్తోంది. మొన్నటివరకు అసంతృప్తులతో కొట్టుమిట్టాడిన టీ కాంగ్రెస్ ఇప్పుడు ఒక్కతాటిపైకి వచ్చినట్ల తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ అందరూ కలిసి రావాలని లేకుంటే మీకే నష్టం అని ఢిల్లీ పెద్దలు హెచ్చరించినట్లు సమాచారం. ఇక హాథ్ సే హాథ్ జోడో యాత్రలో పాల్గొనకుండా నిర్లక్ష్యం చేస్తే వచ్చే ఎన్నికల్లో వారికి టికెట్ ఇచ్చే అవకాశం లేదని తెలిపారు. దీంతో ప్రతినేత ఇందులో పాల్గొనడానికి ముందుకు వస్తున్నారు. గురువారం ప్రారంభించిన యాత్రలలో యాదాద్రి జిల్లాలో పాల్వాయి స్రవంతి కరీంనగర్ జిల్లాలో పొన్నం ప్రభాకర్ లాంటి వారు పాల్గొన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే లక్ష్యంగా చేపట్టిన 'హాథ్ సే హాథ్ జోడో యాత్ర'తో కాంగ్రెస్ ప్రజలకు చేరువవుతుందని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో బీజేపీ బీఆర్ఎస్ విధానాలు ప్రజలకు నచ్చడం లేదని వారికి కాంగ్రెస్ ప్రత్యామ్నాయంగా మారనుందని చెప్పనున్నారు. కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేయనున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజలు సంతోషంగా ఉన్నారని ప్రచారం చేయనున్నారు.

# జగన్ సర్కారుకు సుప్రీంకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ

న్యూ ఢిల్లీ జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : జగన్ సర్కారుకు సుప్రీంకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. అహోబిలం మఠంపై ఏపీ ప్రభుత్వ కుట్రకు సుప్రీంకోర్టు బ్రేక్ వేసింది. అహోబిలం మఠం స్వాధీనం కోసం రాష్ట్ర ప్రభుత్వ ఎత్తులను సుప్రీంకోర్టు చిత్తు చేసింది. మఠం సాధారణ కార్యకలాపాలతో ప్రభుత్వానికి సంబంధం ఏమిటని ప్రశ్నించింది. ఈ వ్యవహారంలో రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకోబోమని జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ ఎఎస్ ఓఖా ధర్మాసనం తేల్చి చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. మఠాన్ని ఎందుకు చేజిక్కించుకోవాలనుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డిని ధర్మాసనం ప్రశ్నించింది. ఆలయాలను, ధార్మిక

# అవినాష్ రెడ్డిపై రాజకీయ కుట్ర జరుగుతోంది

## – సజ్జల సంచలన వ్యాఖ్యలు

అమరావతి జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );వైఎస్ వివేకా హత్య కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి సీబీఐ నోటీసులు జారీ చేయడంపై ఏపీ ప్రభుత్వ సలహాదారు ఆ పార్టీలో నెంబర్ టూగా చలామణి అవుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. సీఎం జగన్ కు బంధువు అయిన వైఎస్ అవినాష్ రెడ్డిపై రాజకీయ కుట్ర జరుగుతోందని సజ్జల సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీలోని టీడీపీ స్లీపర్ సెల్స్ (పరోక్షంగా సుజనా చౌదరి సీఎం రమేశ్ వంటి వారిని ఉద్దేశించి) వైఎస్ అవినాష్ రెడ్డికి వ్యతిరేకంగా చక్రం తిప్పుతున్నారని సజ్జల ఆరోపించారు.కాగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై సజ్జల మండిప డ్డారు. పవన్ ఏ ప్రాతిపదికన ఆ వ్యాఖ్యలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఒక అంశంపై మాట్లాడే ముందు నిజానిజాలు తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు సబ్ ప్లాన్ కంటే ఎక్కువ నిధులు మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు తన ప్రభుత్వంలో ఐదేళ్లలో ఎస్సీ ఎస్టీలకు రూ.33 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు. సీఎం జగన్ నేతృత్వంలోని ప్రభుత్వం మూడేళ్లలోనే ఎస్సీ ఎస్టీలకు రూ.48 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు.చంద్రబాబు స్క్రిప్టు చదివే "విజిటింగ్ గెస్ట్" పవన్ కల్యాణ్ అని సజ్జల తీవ్ర విమర్శలు చేశారు. చంద్రబాబు చేతిలో పవన్ రిమోట్ ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. పొత్తులపై పవన్ కళ్యాణ్ మూడు ఆప్షన్స్ వింటుంటే నవ్వు వస్తోందని చెప్పారు. లాభం లేకున్నా చంద్రబాబుకు మద్దతివ్వడం వల్ల కలిగే నాలుగో ఆప్షన్ ఏమిటో కూడా చెప్పాలని పవన్ ను కోరారు.తమ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి వైఎస్ జగనేనని తేల్చిచెప్పారు. మరి టీడీపీ జనసేన కూటమిలో ముఖ్యమంత్రి అభ్యర్థి పవన్ లోకేష్ చంద్రబాబుల్లో ఎవరో చెప్పాలని కోరారు. ప్రతిపక్షాలకు వైఎస్సార్సీపీ భయపడదని సజ్జల తేల్చిచెప్పారు. టీడీపీ జనసేన విడివిడిగా పోటీ చేసినా కలిసి పోటీ చేసినా ఎన్నికలను ఎదుర్కొనేందుకు వైఎస్సార్సీపీ సిద్ధంగా ఉందన్నారు. ప్రతిపక్షాల పొత్తులకు సంబంధించి వైఎస్సార్సీపీ గెలుపు అవకాశాలపై ఎలాంటి ప్రభావం లేదన్నారు.కాగా సజ్జల వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వైఎస్ అవినాష్ రెడ్డిని వైఎస్ వివేకా హత్య కేసులో విచారణకు రావాలని సీబీఐ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జనవరి 28న హైదరాబాద్ లో విచారణకు అవినాష్ రెడ్డి హాజరు కానున్నారు. ఈ సందర్భంగా ఆయనను అరెస్టు చేసే అవకాశముందనే ప్రచారం కూడా సాగుతుండటం గమనార్హం. ఈ నేపథ్యంలో సజ్జల వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. అవినాష్ రెడ్డిపై రాజకీయ కుట్ర చేయాల్సిన అవసరం ఎవరికి ఉంటుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# తెలంగాణ వంజరి సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

హైదరాబాద్ జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణ వంజరి సేవా సంఘం వార్షిక క్యాలెండర్ 2023 నుఅంబర్పేట శాసనసభ్యులు కాలేరు వెంకటేష్ ఆవిష్కరించారు. ఈరోజు న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కె చంద్ర శేఖర రావు నాయకత్వంలో అనేక బీసీ కులాలకు వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని అన్నారు.కెసిఆర్ గారి నాయకత్వం లోనేవంజరి కులస్తులకు ఎమ్మెల్యే పదవి మరియుఉప్పల్ భగయత్ ఆత్మగౌరవ భవనం కేటాయించేయడం జరిగిందని ఆయన నాయకత్వంలో వంజరులకు జాతీయస్థాయిలో కూడా అన్ని కులాలకు వర్గాలకు మరింత మేలు జరిగే విధంగా ప్రయత్నాలు చేస్తామని ఆయన అన్నారు. . ఈ కార్యక్రమంలో



అఖిలభారత వంజరి సేవా సంఘం జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు సాల్వేరు కృష్ణ వంజరి తెలంగాణ వంజరి సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాత్రిక ధర్మరాజుమరియు తెలంగాణ వంజ రి సంఘం సీనియర్ నాయకులు దాత్రిక కాశీనాథ్ విటల్ నారాయణ ఎదగని హరినాథ్ అముదా ప్రవీణ్ ఎదుగని రామకృష్ణ పోత్నక్ సతీష్ గాయర్ బద్రీనాథ్ కాలేరు యుగంధర్ లండేరి శ్రీనివాసం విటల్ శ్రీనివాస రావు కాలేరు శ్రీనివాస్ ఎంకే సూర్యనారాయణ దొరే గంగరాజు వంజరి నాగరాజు బండే పద్మ నవాత్ సాయి పాల్గొన్నారు

# యూనియన్ బడ్జెట్ 2023-24 చివరి దశ హల్వా వేడుకతో ప్రారంభమవుతుంది



న్యూఢిల్లీ, జనవరి 27:కేంద్ర బడ్జెట్ 2023–24 కోసం బడ్జెట్ తయారీ ప్రక్రియ యొక్క చివరి దశకు గుర్తుగా హల్వా వేడుక ఈరోజు మధ్యాహ్నం నార్త్ బ్లాక్‌లో కేంద్ర ఆర్థిక ఉ కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ మరియు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రులు శ్రీ పంకజ్ చౌదరి మరియు డా. భగవత్ కిసన్‌రావ్ కరద్ సమక్షంలో జరిగింది.

బడ్జెట్ తయారీ యొక్క "లాక్–ఇన్" ప్రక్రియ ప్రారంభం కావడానికి ముందు ప్రతి సంవత్సరం హల్వా వేడుకను ఒక ఆచారంగా నిర్వహిస్తారు.

మునుపటి రెండు యూనియన్ బడ్జెట్‌ల మాదిరిగానే, యూనియన్ బడ్జెట్ 2023–24 కూడా కాగిత రహిత రూపంలో పంపిణీ చేయబడుతుంది. కేంద్ర బడ్జెట్ 2023–24 ఫిబ్రవరి 1, 2023న సమర్పించబడుతుంది.

రాజ్యాంగం సూచించిన వార్షిక ఆర్థిక ప్రకటన (సాధారణంగా బడ్జెట్ అని పిలుస్తారు), గ్రాంట్స్ డిమాండ్ (ఆఉ), ఫైనాన్స్ బిల్లు మొదలైన వాటితో సహా మొత్తం 14 యూనియన్ బడ్జెట్ పత్రాలు "యూనియన్ బడ్జెట్ మొబైల్ యాప్"లో అవాంతరాలు లేకుండా అందుబాటులో ఉంటాయి. పార్లమెంట్ సభ్యులు (ఎంపీలు) మరియు సామాన్య ప్రజలు డిజిటల్ సౌలభ్యం యొక్క సరళమైన రూపాన్ని ఉపయోగించి బడ్జెట్ పత్రాలను అందుబాటు లో ఉంటుంది. ఇది ద్విభాషా (ఇంగ్లీష్ ఉ హిందీ) మరియు ఆండ్రాయిడ్ మరియు ఐఓఎస్ ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులో ఉంటుంది.

1 ఫిబ్రవరి 2023న పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం పూర్తయిన తర్వాత బడ్జెట్ పత్రాలు మొబైల్ యాప్‌లో అందుబాటులో ఉంటాయి.

హల్వా వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి తో పాటు డా. టీ వీ . సోమనాథన్, ఆర్థిక కార్యదర్శి ఉ కార్యదర్శి వ్యయం; శ్రీ అజయ్ సేథ్, ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి; శ్రీ తుహిన్ కాంత పాండే, కార్యదర్శి, దీపం; శ్రీ సంజయ్ మల్హోత్రా, కార్యదర్శి, రెవెన్యూ; డాక్టర్ అనంత వి. నాగేశ్వరన్, ముఖ్య ఆర్థిక సలహాదారు; శ్రీ నితిన్ గుప్తా, చైర్మన్, సెంట్రల్ బోర్డ్ ఫర్ డైరెక్ట్ టాక్సెస్ (సి బీ డీ టీ ) ; శ్రీ వివేక్ జోహ్రీ, పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్ కోసం సెంట్రల్ బోర్డ్ (సి బీ ఐ సి ); మరియు బడ్జెట్ తయారీ మరియు సంకలన ప్రక్రియలో పాల్గొన్న ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఇతర అధికారులు మరియు సిబ్బందితో పాటు అదనపు కార్యదర్శి (బడ్జెట్) శ్రీ ఆశిష్ వచాని కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వేడుకలో భాగంగా, ఆర్థిక మంత్రి కూడా బడ్జెట్ ప్రెస్‌లో పర్యటించారు మరియు సంబంధిత అధికారులకు ఆమె శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు సన్నాహాలను సమీక్షించారు.

# గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో 'కంటి వెలుగు'



వరంగల్, జనవరి 27:గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల కొరకు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ మదన్ మోహన్, ఐఅండ్ పీఆర్ ఏడి లక్ష్మణ్ కుమార్, కార్పరేటర్ కోమల కిషన్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి బొల్లారపు సదయ్య, టీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి తోట సుధాకర్, రాష్ట్ర నాయకులు గడ్డం కేశవమూర్తి, కొండల్ రావు, గాడిపెల్లి మధు, వల్లాల వెంకటరమణ, పిన్నా శివకుమార్, బి. దయాసాగర్, ఎం. సుధాకర్, ఎన్. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి (ఐసి) డాక్టర్ జితేంద్ర సింగ్ సమక్షంలో

# ప్రపంచంలోనే మొట్టమొదటి ఇంట్రా నాసల్ కోవిడ్-19 వ్యాక్సిన్

న్యూఢిల్లీ, జనవరి 27:కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి (ఐసి) డాక్టర్ జితేంద్ర సింగ్ సమక్షంలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా తి ఇంకోవాక్ కోవిడ్–19 వ్యాక్సిన్‌ను గురువారం ఆవిష్కరించారు. ఇంకోవాక్ అనేది ప్రైమరీ 2–డోస్ షెడ్యూల్ కోసం, హెటెరోలాగస్ బూస్టర్ డోస్‌గా ఆమోదం పొందిన ప్రపంచంలోని మొట్టమొదటి ఇంట్రానాసల్ కోవిడ్ 19 వ్యాక్సిన్. దీనిని భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (బీబీఐఎల్) బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ (బిఐఆర్ఏసి) సహకారంతో అభివృద్ధి చేసింది, ఇది బయోటెక్నాలజీ విభాగం, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ పరిధిలోని పిఎస్యు..

ఈ కార్యక్రమంలో తన హర్షం వ్యక్తం చేసిన డాక్టర్ మాండవియ, ప్రపంచంలో సరఫరా చేసే 65% వ్యాక్సిన్‌లు భారతదేశం నుండి ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటి నాసికా వ్యాక్సిన్‌ను తీసుకొచ్చినందుకు బీబీఐఎల్ బృందాన్ని, బయోటెక్ విభాగానికి అభినందనలు తెలుపుతూ, "ప్రపంచంలో మొట్టమొదటి ఇంట్రా–నాసల్ కోవిడ్ 19 వ్యాక్సిన్, ఇది ఆత్మనిర్భర్ భారత్ పిలుపుకు అద్భుతమైన నివాళి" అని పేర్కొన్నాడు.

నాణ్యమైన, సరసమైన మందులను ఉత్పత్తి చేయడంలో భారతదేశం వ్యాక్సిన్ తయారీ, ఆవిష్కరణ సామర్థ్యం ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోందని కేంద్ర ఆరోగ్య మంత్రి తెలిపారు. ఐసిఎంఆర్ సహకారంతో బీబీఐఎల్ ప్రపంచంలోనే మొట్టమొదటి కోవిడ్ వ్యాక్సిన్‌ను ప్రారంభించిన ఒక నెలలోనే భారతదేశంలో కొవాక్సిన్ను ప్రవేశపెట్టిందని కూడా ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.

బిఐఆర్ఏసి సహకారంతో మరొక వ్యాక్సిన్‌ని ఆవిష్కరించినందుకు బీబీఐఎల్ ని అభినందిస్తూ, "అభివృద్ధి చెందుతున్న దేశాలలో సాధారణ వ్యాధులకు వ్యాక్సిన్‌లు మందులను అభివృద్ధి చేయడంలో భారతదేశం ముందంజలో ఉంది" అని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఆత్మనిర్భర్ భారత్‌ను బలోపేతం చేయడమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా వ్యాక్సిన్ అభివృద్ధి, తయారీ కేంద్రంగా భారతదేశం హోదాను పెంచి, "మిషన్ కోవిడ్ సురక్ష"ని ప్రేరేపించడం, ప్రారంభించడం కోసం గౌరవనీయ ప్రధానమంత్రి వ్యక్తిగత జోక్యం, క్రమమైన పర్యవేక్షణను ఆయన ప్రశంసించారు. భారతదేశం సైన్స్ అండ్ టెక్నాలజీ సామర్థ్యాలు. "తదుపరి దశ నాన్–కమ్యూనికేషన్ వ్యాధులకు వ్యాక్సిన్‌లను అభివృద్ధి చేయడం" అని ఆయన చెప్పారు.

జికోవ్ –డి, 12 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలు, పెద్దలు సహా అందరికి అందించడానికి కోవిడ్–19 కోసం భారతదేశం స్వదేశీంగా అభివృద్ధి చేసిన డిఎన్ఏ ఆధారిత వ్యాక్సిన్, జికోవ్ –డి కూడా మంత్రిత్వ శాఖలోని బయోటెక్నాలజీ విభాగం భాగస్వామ్యంతో అభివృద్ధి చేశారు.
.

ఇంకోవాక్ అనేది తక్కువ ఖర్చుతో కూడుకున్న కోవిడ్ వ్యాక్సిన్, దీనికి సిరంజిలు, సూదులు, ఆల్కహాల్ వైప్స్, బ్యాండేజ్ మొదలైనవి అవసరం లేదు, ఇంజెక్ట్ చేయగల వ్యాక్సిన్‌లకు సాధారణంగా అవసరమైన సేకరణ, పంపిణీ, నిల్వ, బయోమెడికల్ వ్యర్థాల తొలగింపుకు సంబంధించిన ఖర్చులను ఆదా చేస్తుంది. ఇది వెక్టార్–ఆధారిత ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించుకుంటుంది, ఇది కొన్ని నెలల్లో పెద్ద ఎత్తున ఉత్పత్తికి దారితీసే అభివృద్ధి చెందుతున్న వేరియంట్‌లతో సులభంగా నవీకరించబడుతుంది. ఈ వేగవంతమైన ప్రతిస్పందన సమయపాలనలు ఖర్చుతో కూడుకున్న మరియు సులభమైన ఇంట్రానాసల్ డెలివరీ సామర్థ్యంతో కలిపి, భవిష్యత్తులో అంటు వ్యాధులను పరిష్కరించడానికి ఇది ఒక ఆదర్శ వ్యాక్సిన్‌గా ఉంటుంది.

తిఇంకోవాక్అ నేది తక్కువ ఖర్చుతో కూడుకున్న కోవిడ్ వ్యాక్సిన్, దీనికి సిరంజిలు, సూదులు, ఆల్కహాల్ వైప్స్, బ్యాండేజ్ మొదలైనవి అవసరం లేదు, ఇంజెక్ట్ చేయగల వ్యాక్సిన్‌లకు సాధారణంగా అవసరమైన సేకరణ, పంపిణీ, నిల్వ మరియు బయోమెడికల్ వ్యర్థాల తొలగింపుకు సంబంధించిన ఖర్చులను ఆదా చేస్తుంది. ఇది వెక్టార్–ఆధారిత ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించుకుంటుంది, ఇది కొన్ని నెలల్లో పెద్ద ఎత్తున ఉత్పత్తికి దారితీసే అభివృద్ధి చెందుతున్న వేరియంట్‌లతో సులభంగా నవీకరించబడుతుంది. ఈ వేగవంతమైన ప్రతిస్పందన సమయపాలనలు ఖర్చుతో కూడుకున్న, సులభమైన ఇంట్రానాసల్ డెలివరీ సామర్థ్యంతో కలిపి, భవిష్యత్తులో అంటు వ్యాధులను పరిష్కరించడానికి ఇది ఒక ఆదర్శ వ్యాక్సిన్‌గా చేస్తుంది.

ఈ కార్యక్రమంలో బయోటెక్నాలజీ విభాగం కార్యదర్శి డాక్టర్ రాజేష్ గోఖలే, టెక్నాలజీ డెవలప్‌మెంట్ బోర్డు కార్యదర్శి శ్రీ రాజేష్ కుమార్ పాఠక్, మంత్రిత్వ శాఖలోని ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భారత్ బయోటెక్ డాక్టర్ కృష్ణ ఎల్లా, సహ వ్యవస్థాపకుడు, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్, శ్రీమతి. భారత్ బయోటెక్ సహ వ్యవస్థాపకురాలు మరియు ఎండీ సుచిత్రా ఎల్లా కూడా పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వంలో 33జిల్లాల్లో అభివృద్ధి - ఉప్పల శ్రీనివాస్ గుప్తా




హైదరాబాద్, జనవరి 27:సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం పరిధిలోని 33 జిల్లాల్లోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలపెమ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. హైదరాబాద్, బేగంపేటలోని కంట్రీ క్లబ్ లో వైశ్య యూత్ అసోసియేషన్ –సికింద్రాబాద్ ఆధ్వర్యంలో జరిగిన 52వ ఇన్‌స్టాలేషన్ నైట్ కార్యక్రమంలో అధ్యక్షుడిగా శ్రవణ్ కుమార్ వుప్పాల, జనరల్ సెక్రటరీ గా వేణు మాధవ్ జవ్వాజీ, కోశాధికారిగా శ్రీమున్ రాచకొండ అండ్ కార్యవర్గ సభ్యుల ఎన్నిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా వైశ్య యూత్ అసోసియేషన్ –సికింద్రాబాద్ ఆధ్వర్యంలో ఉప్పల శ్రీనివాన్ గుప్తాకు మెమెంటో అందజేసి, శాలువాతో సన్మానం చేయడం జరిగింది. అనంతరం వైశ్యయూత్ అసోసియేషన్ –సికింద్రాబాద్ అండ్ వారి టీమ్ సభ్యులు–2023 సంవత్సరానికి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా? ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ? రాబోయే రోజుల్లో ఇంకా తెలంగాణ టూరిజం, రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ టూరిజంను ఒక హబ్ లాగా తీర్చిదిద్దున్నారన్నారు.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 24 గంటల కరెంట్ ఇచ్చి కరెంట్ కోతలు లేకుండా చేశారన్నారు. పరిశ్రమ లాల్ పవర్ హాలిడేస్ లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో వ్యాపారులందరూ ప్రశాంతంగా వ్యాపారం చేసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఇన్ని సంవత్సరాల కాలంలో ఆర్యవైశ్యులను గుర్తించి, వారికి ప్రాముఖ్యత ఇచ్చి న్యాయం చేసింది సీఎం కేసీఆర్ ఒక్కరు మాత్రమేనన్నారు. అన్ని కులాలు, మతాల వారితో సత్సంబంధాలు కలిగి ఉండే అవకాశం ఒక్క ఆర్యవైశ్య కులానికి మాత్రమే ఉంటుందన్నారు. రైస్ మిల్లులు, కిరాణం, తదితర వ్యాపారాలు, పరిశ్రమలు, పలు రకాల వ్యాపారం చేయడంలో ఆర్యవైశ్య సోదరులు ముందుంటారన్నారు. కరోన సమయంలో కూడా బయటకు వచ్చి పేదలకు సాయం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో.. ప్రెసిడెంట్ శ్రవణ్ కుమార్ వుప్పాల, వీవైఏఎస్ మాజీ అధ్యక్షులు ఉప్పల రాజేశ్వర్, ప్రెసిడెంట్ మదన్ మోహన్ వేము, సెక్రటరీ సంపత్ చీకోటి, కోశాధికారి శ్రవణ్ కుమార్ వుప్పాల, జనరల్ సెక్రటరీ వేణు మాధవ్ జవ్వాజీ, కోశాధికారి శ్రీమున్ రాచకొండ జాయింట్ ట్రెసరర్, డైరెక్టర్స్, చైర్మెన్స్, అడ్వైజర్స్, అండ్ కార్యవర్గ సభ్యులు ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్‌కు చేరుకున్న ఒడిశా మాజీ సీఎం గిరిధర్

హైదరాబాద్, జనవరి 27: ఒడిశా మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. మాజీ సీఎం గిరిధర్ గమాంగ్‌కు ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్‌తో పాటు పలువురు నాయకులు ఘనస్వాగతం పలికారు. మరికాసేపట్లో సీఎం కేసీఆర్ కూడా తెలంగాణ భవన్‌కు చేరుకోనున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో గిరిధర్ గమాంగ్ బీఆర్ఎస్ కండువా కప్పుకోనున్నారు. గిరిధర్ గమాంగ్‌తో పాటు ఆ రాష్ట్ర మాజీ మంత్రి శివరాజ్ పాంగి, ఇతర నాయకులు కూడా బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నారు.

గిరిధర్ గమాంగ్ ఈ నెల 25న బీజేపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన కుమారుడు శిశిర్ గమాంగ్ కూడా బీజేపీకి రాజీనామా చేశారు. 2015లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు. ఇటీవలే ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గిరిధర్ గమాంగ్ తన కుమారుడు కలిసిన సంగతి తెలిసిందే.

**9 పర్యాయాలు పార్లమెంటుకు ఎన్నిక**

ఒడిశా రాజకీయాల్లోనే కాదు, దేశ రాజకీయాల్లోనూ గిరిధర్ గమాంగ్‌కు ప్రత్యేకత ఉన్నది. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న గమాంగ్ సొంత రాష్ట్రం నుంచి 9 పర్యాయాలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. 1972 నుంచి 2004 దాకా వరుసగా కోరాపుట్, లక్ష్మీపూర్ స్థానాల నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1999 ఫిబ్రవరి 17 నుంచి డిసెంబర్ 6 వరకు సుమారు 10 నెలలపాటు ఒడిశా ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం వ్యవహారశైలి నచ్చక 2015లో ఆయన బీజేపీలో చేరారు. కాగా, గిరిధర్ సతీమణి హేమ గమాంగ్ 1999లో ఎంపీగా వ్యవహరించారు.

# చిరుధాన్యాల రంగంలో దక్షిణ దేశాల మధ్య సహకారం

న్యూఢిల్లీ, జనవరి 27:చిరుధాన్యాల రంగంలో దక్షిణ–దక్షిణ దేశాల మధ్య సహకారం, సమన్వయం మరింత అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యంగా వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ అభిలాక్ష్ లిఖి నేతృత్వంలోని ఉన్నత స్థాయి భారతీయ ప్రతినిధి బృందం నేడు నైజీరియా రాజధాని అబుజాకు చేరుకుంది.

"చిరుధాన్యాల ప్రత్యేక పర్యటన" నాలుగు రోజుల పాటు 2023 జనవరి 26 నుండి జనవరి 29 వరకు జరుగుతుంది.నైజీరియాకు బయలుదేరి వెళ్ళకముందు శ్రీ లేఖి ఒక ప్రకటన విడుదల చేశారు. భారతదేశం పర్యవేక్షణలో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023 ప్రారంభం కానున్న నేపథ్యంలో చేపట్టిన పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది అని శ్రీ లేఖి అన్నారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం మొదటి రోజున కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు/ కేంద్ర పాలిత ప్రాంతాలు,భారత రాయబార కార్యాలయాలు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తాయి.

ఆఫ్రికన్ ఖండంలోని 54 దేశాలలో నైజీరియా 2వ అత్యంత ధనిక , అత్యధిక జనాభా కలిగిన దేశంగా గుర్తింపు పొందింది. ఆఫ్రికన్ ఖండం ఎదుర్కొంటున్న అత్యంత భయంకరమైన సవాళ్లలో ఒకటిగా ఉన్న "ఆహార భద్రత లోపాన్ని" పరిష్కరించడానికి ఈజిప్ట్, దక్షిణాఫ్రికా, అల్జీరియా, మొరాకో, ఇథియోపియా, కెన్యా, అంగోలా,ఘనా, సూడాన్ వంటి దేశాలతో కలిసి భారతదేశం చేస్తున్న నైజీరియా చేరితే చిరుధాన్యాల రంగంలో దక్షిణ–దక్షిణ సహకారానికి ఇది ఒక నమూనాగా మారుతుంది. భారతదేశం, ఆఫ్రికా దేశాలు ఒకే రకమైన ప్రాధాన్యతా రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న ప్రపంచ ఆహార మార్కెట్లలో సారూప్య పాత్రలు పోషిస్తున్నాయి. దీనివల్ల వ్యవసాయ రంగంలో ముఖ్యంగా చిరుధాన్యాల ఉత్పత్తి,ప్రోత్సాహ రంగాలలో రెండు దేశాలు కలిసి పనిచేయడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి .

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలో 2003 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా పాటించాలని ఐక్యరాజ్యసమితి సాధారణ సమావేశంలో భారతదేశం ప్రతిపాదించింది. భారతదేశం చేసిన ప్రతిపాదనను ఐక్యరాజ్యసమితి ఏకగ్రీవంగా ఆమోదించింది. ఐక్యరాజ్యసమితి ఆమోదించిన తీర్మానంతో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం అమలులో కీలక పాత్ర పోషించే అవకాశం భారతదేశానికి లభించింది. ప్రజా ఉద్యమంగా అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరాన్ని నిర్వహించాలని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నిర్ణయించారు. ఇదేసమయంలో చిరుధాన్యాల రంగంలో భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానం సాధించి అంతర్జాతీయ కేంద్రంగా అభివృద్ధి చెందాలని కూడా శ్రీ నరేంద్ర మోదీ నిర్ణయించారు.

ఇటలీలోని రోమ్‌లో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం –2023 ప్రారంభ కార్యక్రమాన్ని ఐక్యరాజ్యసమితి ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ నిర్వహించింది.ప్రారంభ కార్యక్రమంలో శాఖ సహాయ మంత్రి శ్రీమతి సుశ్రీ శోభా కరంద్లాజే నేతృత్వంలో భారత ప్రతినిధి బృందం పాల్గొంది. బృందం సభ్యులుగా వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శుభ ఠాకూర్ ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అందించిన ఉత్సవ సందేశాన్నిశ్రీమతి సుశ్రీ శోభా కరంద్లాజే వినిపించారు.

అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం –2023లో 140 పైగా దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు పాల్గొంటాయి. ఆయా దేశాల్లో నివసిస్తున్న భారతీయులు, వాణిజ్య సంస్థలు, ఆహార ప్రియులు, ఆహార పదార్థాల దిగుమతి దారులు మరియు స్థానిక రెస్టారెంట్లు మొదలైన వారి సహకారంతో ప్రదర్శన, సెమినార్‌లు, చర్చలు నిర్వహించి ప్రవాస భారతీయుల ప్రవాసుల సహాయంతో చిరుధాన్యాలతో వండిన వంటల ప్రదర్శనలు/పోటీలు నిర్వహించి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా చిరుధాన్యాల వంటకాల రుచులు అందిస్తాయి.

తన నైజీరియా పర్యటన గురించి మాట్లాడిన శ్రీ లిఖి అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం ప్రచారంలో భాగంగా అబుజాలోని భారత హైకమిషన్, లాగోస్‌లోని భారత కాన్సులేట్ జనరల్ మిల్లెట్స్ ఫుడ్ ఫెస్టివల్ , చిరుధాన్యాల వంటల పోటీ నిర్వహిస్తాయని అన్నారు. నైజీరియా. మిల్లెట్స్ ఫుడ్ ఫెస్టివల్ హై కమిషన్ ప్రాంగణంలో జరుగుతుంది. నైజీరియా దేశ ప్రముఖులు , భారతీయ ప్రజలతో సహా ఆహ్వానితులకు ప్రత్యేక వంటకాలు అందిస్తారు.

జీ–20 అధ్యక్ష బాధ్యతలను భారతదేశం స్వీకరించిన నేపథ్యంలో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం జరుగుతున్న అంశాన్ని భోపాల్‌లో జరిగిన ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌లో 2023 జనవరి 24న కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్‌తోమర్ ప్రస్తావించారని శ్రీ లేఖి అన్నారు.. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు, మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమలో మాత్రమే కాకుండా భారతదేశ శక్తి సామర్థ్యాలు ప్రపంచ దేశాలు గుర్తిస్తాయని అన్నారు. "హోల్ ఆఫ్ గవర్నమెంట్'',''హోల్ ఆఫ్ సొసైటీ'' విధానం స్ఫూర్తితో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023 ని నిర్వహిస్తామని శ్రీ లిఖి అన్నారు.

కోఆపరేటివ్ రిపబ్లిక్ ఆఫ్ గయానా అధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ ఇర్ఫాన్ అలీ తన వారం రోజుల భారత పర్యటనలో 2023 జనవరి 12వ తేదీన కేంద్ర వ్యవసాయం రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్‌తోమర్‌తో జరిపిన చర్చల్లో తమ దేశంలో చిరుధాన్యాల సాగుకు 200 ఎకరాల భూమిని అందించారని శ్రీ లేఖి తెలిపారు. 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం (ఎజఒ)గా ఐక్యరాజ్యసమితి ప్రకటించినందుకు గౌరవసూచకంగా ప్రైవేట్ రంగానికి వ్యవసాయ భూమిని అందించాలని రిపబ్లిక్ ఆఫ్ గయానా నిర్ణయించింది.

విజన్‌ను ప్రదర్శించడానికి 2023 ఫిబ్రవరిలో జరగనున్న కరీబియన్ కమ్యూనిటీ (అంఖీఎఅూఒ) ప్రభుత్వాధినేతల సదస్సుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీని డాక్టర్ ఇర్ఫాన్ అలీ ఆహ్వానించారు. వ్యవసాయం,ఆహార భద్రతపై భారతదేశం అనుసరిస్తున్న విధానాలపై ప్రసంగించాలని కోరారు. 17 దేశాల అధినేతలను ఉద్దేశించి వర్చువల్ విధానంలో అయినా ప్రసంగించి కరేబియన్ దేశాలలో చిరుధాన్యాలను ప్రోత్సహించడానికి కృషి చేయాలని అయన కోరారు. భారత వ్యవసాయ శాఖ మంత్రితో చిరుధాన్యాలపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తామని ఆయన అన్నారు.

# సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతోనే లాభాల్లోకి ఆర్టీసీ : శాసన మండలి చైర్మన్



హైదరాబాద్, జనవరి 27:: సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతోనే ఆర్టీసీ లాభాల పట్టిందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు. మిర్యాలగూడ డివిజన్ ఆర్టీసీ డిపోలో 21 నూతన బస్సులను ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుతో కలిసి మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శనివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగులకు గతంలో ఎలాంటి వసతులు ఉండేవి కాదు. కానీ ఇప్పుడు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఆర్టీసీని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో లాభాల్లో ఉన్న డిపోల్లో మన మిర్యాలగూడ మూడో స్థానంలో ఉందన్నారు. సంస్థ అభివృద్ధి కోసం బాగా కష్టపడి పని చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ప్రజలు వీలైనంత వరకు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు.

# ఇక వణుకుడే..! హైదరాబాద్?కు 'ఎల్లో అలర్ట్'..

హైదరాబాద్, జనవరి 27:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత విపరీతంగా పెరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో చలి పంజా విసురుతుంది. హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. సుమారు 11 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, ఈ మేరకు సిటీకి ఎల్లో అలర్ట్ ప్రకటించింది. నగరంలో ఇవ్వాల్టి నుంచే విపరీతంగా పొగమంచు కురిసే అవకాశం ఉందని, సిటీవాసులు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా సికింద్రాబాద్, ఎల్బీనగర్, చార్మినార్, ఖైరతాబాద్, శేరిలింగంపల్లి జోన్లలో ప్రభావం ఎక్కువగా ఉండొచ్చని పేర్కొన్నారు. నగరంలో 13 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఇక విపరీతంగా మంచు కురిసే అవకాశం ఉన్న కారణంగా వాహనదారుల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పొగ మంచు కారణంగా ఉదయం వేళల్లో, అలాగే సాయంత్రం పూట ఎదురుగా వచ్చే వాహనాలు అస్పష్టంగా కనిపించే అవకాశం ఉందని, ఫలితంగా యాక్సిడెంట్లు జరిగే ఛాన్స్ ఉందని చెబుతున్నారు. అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని సూచిస్తున్నారు. ఆస్తమా, సైనసైటిస్ వంటి అనారోగ్య సమస్యలు ఉన్న వారు బయటకు వెళ్ళకుండా జాగ్రత్త పడాలని హెచ్చరిస్తున్నారు.

# అధికారులు ఆధిపత్యంతో కాకుండా మానవతా దృక్పథంతో పనిచేయాలి : మంత్రి గంగుల

కరీంనగర్, జనవరి 27: (నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వ అధికారులు ఆధిపత్యంతో కాకుండా మానవతా దృక్పథంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. రాచకొండ కమిషనరేట్ జాయింట్ కమిషనర్ గా బదిలీపై వెళుతున్న వి సత్యనారాయణకు వీడ్కోలు, నూతన సీపీగా బాధ్యతలు చేపట్టిన ఎల్.సుబ్బారాయుడుకు స్వాగతం పలుకుతూ శుక్రవారం కరీంనగర్‌లో ఆత్మీయసమ్మేళనం నిర్వహించారు.




ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సామాన్య మానవునికి న్యాయం జరగాలని తెలిపారు. ప్రజలకు సేవలందించడమే ప్రథమ కర్తవ్యంగా అధికారులు పనిచేయాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఇష్టమైన జిల్లా కరీంనగర్ పేరును చరిత్రలో నిలిచేలా అధికారులు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. బదిలీపై వెళ్లిన వారికి గౌరవంగా వీడ్కోలు పలకడం,కొత్తగా వచ్చిన వారికి స్వాగతం పలకడం మంచి సంప్రదాయమని అన్నారు.

సీపీగా అన్ని వర్గాల మన్ననలు పొందిన కొద్ది మందిలో సత్యనారాయణ ఒకరని కొనియాడారు. కరీంనగర్ లో పని చేసిన అనుభవం ఉన్న అధికారులు క్వాలిటీ గా పని చేస్తారనే పేరు ఉందని, ఆ నమ్మకాన్ని నిజం చేయాలని అన్నారు. మొదటి సారి కరోనా కేసులు కరీంనగర్ లో నమోదు కావడంతో దేశం అంత కరీంనగర్ వైపు చూశారని అన్నారు. ఆ సమయంలో పోలీసుల సహకారం మరువలేనిదని మంత్రి పేర్కొన్నారు.

# క్రీడల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యం : మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మహబూబ్‌నగర్, జనవరి 27:తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ప్రాధ్యానమిస్తుందని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక శాఖల మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా క్రీడా స్టేడియం మైదానంలో తన తల్లితండ్రులు విరసనోళ్ల నారాయణ గౌడ్, శాంతమ్మ పేరుతో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు.

మంత్రి మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుంచేందుకు గ్రామీణాస్థాయిలో క్రీడా ప్రాంగణాలను నిర్మిస్తున్నాని వెల్లడించారు. జాతీయ అంతర్జాతీయ వేదికలపై పథకాలు సాధించే క్రీడాకారులకు నగదు పురస్కారాలను అందిస్తున్నామని ఆయన వివరించారు. క్రీడల్లో రాణించే క్రీడాకారులకు రెండు శాతం ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

సోషల్ మీడియాలో వస్తున్న విషపూరిత ప్రచారానికి యువత ఆకర్షితులు కాకుండా సరైన మార్గంలో నడవాలని సూచించారు.

క్రమశిక్షణ తో తమ జీవితాల్ని చక్కదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో మెగా జాబ్‌మేళాను నిర్వహించి సుమారు 4500 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించామన్నారు.

త్వరలో మరో జాబ్ మేళా నిర్వహించి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా చైర్మన్ గంజి వెంకన్న ముదిరాజ్, కౌన్సిలర్లు కిషోర్, నిర్వాహకులు నరేశ్, రాజేశ్ ,పవన్, రాజేందర్, గిరి, వీరేశ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ ఏర్పాట్ల మధ్య కొనసాగుతోన్న లోకేష్ 'యువగళం' పాదయాత్ర

చిత్తూరు జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర భారీ ఏర్పాట్ల మధ్య కొనసాగుతోంది. లోకేశ్‌కు రక్షణగా 2 వందల మంది ప్రైవేటు బౌన్సర్లు 4వందల మంది వాలంటీర్లు వెంట ఉన్నారు. వారు కుప్పం నుంచి లోకేష్‌ను అనుసరిస్తున్నారు. లోకేష్ పాదయాత్ర కోసం ప్రత్యేక కర్వాన్ వాహనం సిద్ధం చేశారు. పాదయాత్రలో విశ్రాంతి,



పార్టీ నేతలతో సమీక్షల కోసం కార్వాన్‌లో అధునాతన ఏర్పాట్లు చేశారు.తొలిరోజు బహిరంగ సభలో రాష్ట్ర వ్యాప్తంగా నేతలు పాల్గొననున్నారు. ముందుగానే కుప్పం చేరుకున్న పార్టీ నేతలు బహిరంగ సభ వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సభా వేదికపై 300 మంది కూర్చునే విధంగా ఏర్పాట్లు చేశారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యక్తిగత పర్యవేక్షణలో సభా ఏర్పాట్లు జరిగాయి. వాలంటీర్లు పాదయాత్ర మొత్తం లోకేశ్‌తో పాటు కొనసాగే విధంగా ఏర్పాట్లు చేశారు. అంతకుముందు లోకేష్ లక్ష్మీపురం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే హెబ్రాన్ హౌస్ ఆఫ్ వర్షిప్ చర్చిలో ప్రార్థనలు చేశారు. తర్వాత అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కుప్పం బస్టాండ్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి కూడా లోకేష్ నివాళులు అర్పించారు. యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు కుప్పంకు వచ్చారు. దీంతో పసుపు జెండాలు, టీడీపీ శ్రేణులతో సందడితో కుప్పం పసుపుమయంగా మారింది.

# ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తాం.. ఉత్తర తెలంగాణ అంటే ఎంతో ఇష్టం: సీపీ రెమా రాజేశ్వరి

రాజన్న సిరిసిల్ల, జనవరి 27: (నేటినిజం ప్రతినిధి): శాంతి భద్రతల పరిరక్షణ తమ ధ్యేయమని, కమిషనరేట్ పరిధిలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి అన్నారు. శుక్రవారం సీపీగా బాధ్యతలు స్వీకరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ అంటే ఎంతో ఇష్టమని, మొదటి పోస్టింగ్ ఏఎస్పీగా జగిత్యాలలోనే పనిచేశానని గుర్తు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అంటే ప్రత్యేక అభిమానమన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు మంచి పేరుందని, రాబోయే రోజుల్లో మరింత ప్రతిష్ట పెంచేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఎన్నికల ఏడాది అయినందున ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం 24 గంటల పాటు పనిచేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీపీ రెమా రాజేశ్వరి చెప్పారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సమస్యలుంటే ప్రజలు నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీపీకి ఏసీపీలు ఎడ్ల మహేశ్, గోపతి నరెదర్, గిరి ప్రసాద్, మోహన్, ఇన్స్‌పెక్టర్లు ప్రదీప్‌కుమార్, ఇంద్రసేనారెడ్డి, సతీష్, వేణుగోపాల్, చంద్రశేఖర్, రమేశ్ బాబు, ప్రసాద్‌రావు, సంజీవ్, జగదీశ్, రాజ్‌కుమార్, ప్రమోద్‌రావు, ప్రవీణ్, విద్యాసాగర్, నారాయణ నాయక్, కృష్ణారెడ్డి, అశోక్, సత్యనారాయణ, భీమేశ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ముత్తులింగయ్య, శంకరయ్య, ప్రవీణ్, నరేశ్‌లతోపాటు ఎస్ఐలు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# తిరిగి కాషాయం కండువా కప్పుకొండి

హైదరాబాద్ జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: బీజేపీ ని వీడిన నేతలకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ కుమార్ పిలుపు ఇచ్చారు. తిరిగి కాషాయం కండువా కప్పుకోవాలని కోరారు. సమస్యలుంటే చర్చిద్దామని,.. సిద్ధాంతం కోసం పనిచేద్దామని బండి తెలిపారు. తెలంగాణ ప్రజలను ఆదుకునేందుకు కలిసి పోరాడుదామని బండి అన్నారు. ఉద్యమకారులను కేసీఆర్ మోసం చేశారని, బీజేపీలో ఉంటేనే అవకాశా లు వస్తాయని బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రాంతీయ, కుటుంబ పార్టీల్లో అవకాశాలు ఉండవని బండి సంజయ్ తెలిపారు. తెలంగాణ కోసం పార్లమెంట్‌లో కొట్లాడింది విజయశాంతి మాత్రమే అని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వ్యక్తి విజయశాంతి అని బండి సంజయ్ అన్నారు

# చేరికల కమిటీ చైర్మన్‌గా ఈటల సక్సెస్ అవుతారా..?

హైదరాబాద్ జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );టీఆర్ఎస్ లో సుదీర్ఘ కాలం పనిచేయడమే కాకుండా ఆర్థిక వైద్య శాఖ మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్ అనూహ్యంగా పార్టీ మారాల్సి వచ్చింది. అయితే అప్పటికే రాజకీయ పండితుడైన ఈటలకు బీజేపీ రెడ్ కార్పెట్ పరిచింది. హుజూరాబాద్ ఉప ఎన్నికలో ఆయనను గెలిపించడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర చేరికల కమిటీ చైర్మన్ గా నియమించింది. అయితే ఈటల వచ్చిన కొత్తలో ఆయన అనుచరులు ఆయనతో సత్సంబంధాలు ఉన్న వాళ్లు కొంత మంది బీజేపీలో చేరారు. కానీ ఆ తరువాత కాషాయ కండువా కప్పుకోవడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి ఈ పార్టీకి మారడానికి తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బీజేపీ అధిష్టానం ఈటలకు అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తారా..? చేరికల కమిటీ చైర్మన్ గా సక్సెస్ అవుతారా..? అనేది హాట్ టాపిక్ గా మారింది. తెలంగాణ బీజేపీలో రాష్ట్ర అధ్యక్షుడి తరువాత ఈటల రాజేందర్ కు ప్రాధాన్యత ఉందని చెప్పుకుంటారు. దీంతో ఆయనకు చేరికల కమిటీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు. అయితే ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజేందర్ ఒత్తిడిగా ఫీలవుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. బీజేపీలో కేసీఆర్ కోవర్టులున్నారని ఈటల ఆవేదన వైరల్ అయ్యింది. కేసీఆర్ ప్రతి పార్టీలో కోవర్టులను నియమించారని బీజేపీలోనూ ఉన్నారని ఆరోపణలు చేశారు. అందుకే తమ పార్టీలో ఎవరూ చేరడం లేదన్నట్లు కామెంట్స్ చేశారు. ఈ క్రమంలోనే తాను తన బాధ్యతను సరిగా నిర్వర్తించలేక పోతున్నామని మథనపడుతున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో మరెంతో సమయం లేదు. ఈ కొద్ది కాలంలో ఇతర పార్టీల నుంచి బలమైన నేతలను చేర్చుకుంటేనే ఎన్నికల వరకు వారు పార్టీ మారిన సంగతి ప్రజలకు తెలుస్తోంది. సరాసరి ఎన్నికల సమయానికి కొందరు గుర్తింపు ఉన్న నాయకులు పార్టీ మారినా ఇబ్బందే అవుతుంది. అందువల్ల టైం దగ్గరపడుతున్నకొద్దీ ఈటలకు ఏం చేయాలో అర్థం కావడం లేదని కొందరు బీజేపీ నాయకులు అనుకుంటున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతానికి బీఆర్ఎస్ తరువాత బీజేపీనే బలమైన పార్టీగా చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ లో కేడర్ ఉన్నా అసంతృప్తులతో ఆ పార్టీకి బ్యాడ్ నేమ్ వస్తోంది. అయితే మొన్నటి వరకు బీజేపీలో అందరూ ఒక్క తాటిపై నడిచారు. కానీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఎవరి స్వార్థం వారు చూసుకుంటున్నారని కొందరు చర్చించుకుంటున్నారు. ఒక్కోసారి ఈటల కొందరు నాయకుల పేర్లు ప్రతిపాదించినా మిగతా వారికి నచ్చడం లేదని తెలుస్తోంది. మరోవైపు కొందరు నాయకులతో ఈటల సంప్రదింపులు జరపడంతో ఆ విషయాలు ఇతర పార్టీలకు తెలిసిపోతున్నాయి. దీంతో పార్టీ అధినేతలు జాగ్రత్త పడుతున్నారని ఈటల భావిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఈటల తాజాగా చేసిన కామెంట్స్ పార్టీలో అయోమయం నెలకొంది. బీజేపీలో ఎవరు కోవర్టులు ఉన్నారో తెలియక అందరూ ఆందోళనకు గురవుతున్నారు. మరోవైపు ఈటల కామెంట్స్ తో కొందరు డిఫెన్స్ లో పడ్డట్లు తెలుస్తోంది. దీంతో వచ్చే నాయకులు కూడా ఇంట్రెస్ట్ చూపడం లేదని తెలుస్తోంది. ఇప్పుడున్న బీజేపీకి ప్రజా బలం ఉన్నా.. నాయకుల బలం తక్కువే అని చెప్పవచ్చు. ఇతర పార్టీల నుంచి గెలుపు గుర్రాలను చేర్చుకోకపోతే ప్రజలు ఆదరించే అవకాశం లేదు. అందువల్ల ఈటలకు పెద్ద బాధ్యతను అప్పగించారు. మరి ఎన్నికల నాటికైనా ఈటల తన పదవిలో సక్సెస్ అవుతారా..? చూడాలి.

# ఇప్పుడుకిప్పుడు లోక్సభ ఎన్నికలు జరిగితే బిజెపి కి 284 సీట్లు

## –ఇండియా టుడే సీ వోటర్ 'మూడ్ ఆఫ్ ది నేషన్ పోల్' వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 27:లోక్సభ ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం మాత్రమే మిగిలి ఉంది. అయితే దేశ ప్రజలు నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ పనితీరు పట్ల సంతృప్తిగా ఉన్నట్లు ఇండియా టుడే? సీ వోటర్ 'మూడ్ ఆఫ్ ది నేషన్ పోల్' వెల్లడించింది. ఇప్పుడుకిప్పుడు లోక్సభ ఎన్నికలు జరిగితే భారతీయ జనతా పార్టీ 284 సీట్లు గెలుచుకుంటుందని సర్వే వెల్లడించింది.

కాగా కాంగ్రెస్ గతంతో పోల్చితే బాగా మెరుగుపడింది. ఇప్పుడుకిప్పుడు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 191 సీట్లు గెలుచుకుంటుందని సర్వేలో తేలింది. ఈ సర్వే కోసం మొత్తం 140917 మంది అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ పనితీరుపై 72 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేసినట్లు సర్వేలో తేలింది. మూడ్ ఆఫ్ ది నేషన్ పోల్ జనవరి ఎడిషన్ ప్రకారం.. ద్రవ్యోల్బణం కోవిడ్ ?19 మహమ్మారి గత మూడేళ్లుగా చైనా బెదిరింపులు ఉన్నప్పటికీ నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డిఏ ప్రభుత్వంవైపే ప్రజలు మొగ్గుచూపుతున్నారు.వరుసగా దాదాపు తొమ్మిదేళ్లు అధికారంలో ఉన్న తర్వాత కూడా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పనితీరుపై 67 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఆగస్టు 2022 నుండి ఈ సంఖ్య 11 శాతం పెరగడం విశేషం.ఆగస్ట్ 2022లో ఎన్డీఏ ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేసినవారు 37 శాతం ఉండగా అది ఇప్పుడు 18 శాతానికి తగ్గిందని సర్వే తేల్చింది.కోవిడ్?19 మహమ్మారిని ఎదుర్కోవడం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ అతిపెద్ద విజయమని 20 శాతం మంది అభిప్రాయపడ్డారని సర్వే వెల్లడించింది. 14 శాతం మంది ఆర్టికల్ 370ని రద్దు చేయడం ఎన్డీఏ ప్రభుత్వ విజయమని అభిప్రాయపడ్డారు. కాగా సర్వేలో పాల్గొన్న వారిలో 12 శాతం మంది అయోధ్యలో రామమందిరం నిర్మించడం మోడీ ప్రభుత్వం సాధించిన అతిపెద్ద విజయమని పేర్కొన్నారు.ఇక ఎన్డిఏ ప్రభుత్వ అతిపెద్ద వైఫల్యం ఏమిటని అడిగిన ప్రశ్నకు.. 25 శాతం మంది ధరల పెరుగుదల అని చెప్పారు. అయితే 17 శాతం మంది నిరుద్యోగాన్ని పరిష్కరించడంలో వైఫల్యం అని అభిప్రాయపడ్డారు. అలాగే కోవిడ్ ?19 మహమ్మారిని ఎదుర్కోవడం ఎన్డిఏ ప్రభుత్వ అతిపెద్ద వైఫల్యమని ఎనిమిది శాతం మంది చెప్పారు.కాగా ప్రతిపక్ష నేతగా కేజ్రీవాల్ కి 24 శాతం మంది మమతా బెనర్జీకి 20 శాతం మంది రాహుల్ గాంధీకి 13 శాతం మంది మద్దతు తెలిపారు.రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న జోడో యాత్రతో కాంగ్రెస్ జాతకం మారదని 37 శాతం మంది అభిప్రాయపడ్డారు. అయితే ప్రజలతో అనుసంధానమయ్యేందుకు వారి సమస్యలు తెలుసుకునేందుకు ఈ యాత్ర ఉపకరిస్తుందని 29 శాతం మంది చెప్పారు.

# దివ్యాంగుల సంక్షేమం అమలులో తెలంగాణ అగ్రగామి : మంత్రి కొప్పుల ఈశ్వర్



జగిత్యాల, జనవరి 27: తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి వినూత్న పథకాలు అమలు చేస్తూ దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిదిన 67 మంది దివ్యాంగులకు రూ. 37.27 లక్షల విలువ గల ఉచిత సహాయక ఉపకరణాలు, బ్యాటరీ వీల్‌చైర్లు, స్కూటీలు అందజేశారు. అర్హులైన దివ్యాంగులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పూర్తి సబ్సిడీ రుణాల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ దివ్యాంగులకు బాసటగా నిలవడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సాటి మనిషి కష్టం, బాధ అర్థం చేసుకొని తీర్చగలిగినప్పుడే మానవ జన్మకు అర్థం ఉంటుందని పేర్కొన్నారు. దివ్యాంగుల ముఖాల్లో చిరునవ్వు ఉంటేనే ప్రభుత్వానికి ఆత్మ సంతృప్తి ఉంటుందని సీఎం కేసీఆర్ ఎప్పుడూ చెబుతూ ఉంటారని వెల్లడించారు.

గత పాలకులు దివ్యాంగులను పట్టించుకోలేదని ఆరోపించారు. దేశంలో మరెక్కడా లేని విధంగా దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. దివ్యాంగుల్లో ఆత్మగౌరవాన్ని పెంచడంతోపాటు ఎవరి సాయం లేకున్నా బతకగలమనే ఆత్మస్థైర్యాన్ని వారిలో నింపిందని పేర్కొన్నారు.

దివ్యాంగులకు రూ.3,016 పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ , మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ, ఎంపీపీ చిట్టి బాబు, జడ్పీటీసీ బత్తిని అరుణ, గొల్లపల్లి జడ్పీటీసీ గోస్కుల జలేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ రామన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యేరి రాజేశ్, వైస్ చైర్మన్ సునీల్, సొల్ల సురేశ్, పార్టీ అధ్యక్షులు శేఖర్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో.. మంత్రి కేటీఆర్ పర్యటన

హైదరాబాద్, జనవరి 27: మంత్రి కేటీఆర్ రేపు నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో రేపు ఉదయం 9 గంటలకు నిజామాబాద్ చేరుకోనున్నారు మంత్రి. కాకతీయ సాండ్ బాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారు మంత్రి కేటీఆర్. అనంతరం ఉదయం 11 గంటలకు రైల్వే అండ్ బ్రిడ్జి ప్రారంభించడంతోపాటు కళాభారతికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. మంత్రి రాక సందర్భంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. పాత కలెక్టరేట్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న కళాభారతికి శంకుస్థాపన చేయనున్నారు. అలాగే రైల్వే కమాన్ వద్ద నూతనంగా నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జిని ప్రారంభించడంతోపాటు కలెక్టరేట్ గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.






# అమెరికాలో ఉద్యోగంలో చేరిన మూడు రోజులకే శ్రీకాకుళం వాసి మృతి

అమరావతి: జనవరి 27:ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుకోవడానికి ఎన్నో ఆశలతో అమెరికాకు వెళ్లిన ఆ యువకుడు మృత్యువాత పడడం అతడి కుటుంబంలో తీరని విషాదం నింపింది. ఉద్యోగంలో చేరిన మూడు రోజులకే ప్రమాదవశాత్తు మరణించిన ఘటన చోటు చేసుకుంది.

శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం ఎం.సున్నాపల్లి గ్రామానికి చెందిన టి. రవికుమార్(35) అనే యువకుడు నౌకలో పనిచేసేందుకు మరో 10 మందితో కలిసి ఈనెల 17న అమెరికాకు వెళ్లాడు. మూడురోజుల కిందట అతడు సీమన్‌గా ఉద్యోగంలో చేరాడు. విధులు నిర్వహిస్తుండగా రవికుమర్ కంటెయినర్‌పై నుంచి జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు.

ఈ విషయం కంపెనీ ప్రతినిధులు కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో వారు కన్నీరుమున్నీరయ్యారు. ఎన్నో ఆశలతో అమెరికాకు వెళ్లిన కుటుంబ సభ్యుడు మరణించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకొచ్చేందుకు సహాయపడాలని మృతుడి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# 2,391 కొత్త పోస్టుల భర్తీకి రాష్ట్ర ఆర్థిక శాఖ అనుమతి..

హైదరాబాద్, జనవరి 27: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ అభ్యర్థులకు మరో శుభవార్త వినిపించింది. మరో 2,391 పోస్టుల భర్తీకి రాష్ట్ర ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ట్వీట్ చేశారు. ఈ ఖాళీ పోస్టులను టీఎస్‌పీఎస్సీ, మెడికల్ హెల్త్ బోర్డు, మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యాసంస్థ భర్తీ చేయనుంది.

బీసీ గురుకులాల్లో మొత్తం 1,499 పోస్టులను భర్తీ చేయనున్నారు. ప్రిన్సిపాల్ పోస్టులు 10, డిగ్రీ లెక్చరర్స్ 480, జూనియర్ లెక్చరర్స్ 185, పీజీటీ 235, టీజీటీ 324 పోస్టులను భర్తీ చేయనున్నారు. సమాచార పౌర సంబంధాల శాఖలో 166 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చింది ఆర్థిక శాఖ.

# భక్తుల సౌకర్యార్థం అందుబాటులోకి టీటీడీ కొత్తయాప్

తిరుమల జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: భక్తుల సౌకర్యార్థం టీటీడీ కొత్తయాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇదివరకు ఉన్న గోవింద యాప్‌ను అప్‌డేట్ చేస్తూ టీటీ దేవస్థానమ్ యాప్‌ను అప్‌గ్రేడ్ చేసింది. జియో సహకారంతో రూపొందించిన ఈ యాప్‌ను టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా దర్శన టికెట్లు, వసతి గదులు, సేవలు ఇలా అన్ని రకాల బుకింగ్స్ , టీటీడీ చరిత్ర తదితర అంశాలన్నింటిని యాప్‌లో అందుబాటులో ఉంచామని వారు వెల్లడించారు. తిరుమల శ్రీవారికి విరాళాలు కూడా అందజేయవచ్చని వారు వివరించారు. గతంలో టీటీడీకి గోవింద యాప్ ఉండగా సాంకేతిక సమస్యలు వస్తుండడంతో వాటి స్థానంలో కొత్త యాప్‌ను తీసుకొచ్చారు. ఇటీవల ప్రయోగాత్మకంగా జియో క్లౌడ్ టెక్నాలజీ ద్వారా ఆన్‌లైన్ టికెట్లు జారీ ప్రక్రియ సులభం కావడంతో నూతన యాప్‌ను తీసుకొచ్చామని పేర్కొన్నారు. మొన్నటి వరకు దర్శన టికెట్లను కేవలం ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకునేవారు. ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చిన యాప్ ద్వారా భక్తులు సులభంగా దర్శనం, గదులు, శ్రీవారిసేవా టికెట్లను బుక్ చేసుకోవచ్చని వారు తెలిపారు. సేవలు జరిగే సమయంలో సుప్రభాతం, తోమాల, అర్చన వంటి వాటిని వినేందుకు వీలుగా యాప్ తయారు చేసినట్లు వివరించారు. ఇప్పటికే గోవింద యాప్‌ను కలిగి ఉన్న వారు గూగుల్ ప్లే స్టోర్ నుంచి టీటీ దేవస్థానమ్స్ ను అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. కొత్తయాప్ ద్వారా ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారాలు వీక్షించవచ్చని వెల్లడించారు.

# ధర కోసం పత్తి రైతుల ఎదురుచూపులు.. రెండు నెలలుగా పతనమైన పత్తి ధరలు

హైదరాబాద్, జనవరి 27:గిట్టుబాటు ధరలు రాకపోవడంతో పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు నెలలుగా రాష్ట్రంలో పత్తి ధరలు భారీగా పతనమయ్యాయి. గతేడాది ఇదే సమయానికి రికార్డు స్థాయిలో క్వింటా పత్తికి రూ.12వేలు ధర పలకగా ఈ సారి రూ.8వేల లోపు మాత్రమే ఉంటోంది. దీంతో తెల్లబంగారంగా పిలుచుకునే పత్తిని సాగు చేసిన రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఈ సీజన్ ఆరంభంలో పత్తికి దాదాపు క్వింటా పత్తికి రూ.9వేలకు పైచిలుకు ధర పలికింది. దీంతో ధర మరింత పెరుగుతుందని ఆశించిన రైతులకు నిరాశే మిగిలింది. గత సంవత్సరం క్వింటాలుకు రూ.12వేలకు పైగా ధర పలికిన పత్తికి ఈ సారి ధర రూ.15వేలు దాటుతుందని ఆశించిన పత్తి రైతులకు నిరాశే మిగిలింది. ఈ సారి పత్తికి మద్దతు ధర క్వింటాల్‌కు రూ.6,300 పలికింది.

బహిరంగ మార్కెట్‌లో రూ.8వేలకు మించి పలకడం లేదు. ఈ ఏడాది అధిక వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో పత్తి పంట దెబ్బతింది.

ఎంత లేదన్నా ఎకరానికి 8 నుంచి 10 క్వింటాళ్లు రావాల్సిన దిగుబడి భారీ వర్షాలకు ఎకరాకు సగటున 4 నుంచి 5 క్వింటాళ్లు మించలేదు. ప్రతికూల పరిస్థితుల్లోనూ వ్యయప్రయాసాలకోర్చి పంట వచ్చిన అరకొర దిగుబడికి కూడా ఆశించిన ధర రాకపోవడంతో రైతులు పత్తి పంటను తమ ఇళ్లలోనే నిల్వ చేసుకుంటున్నారు. ధర వచ్చినపుడే పత్తి అమ్ముతామని స్పష్టం చేస్తున్నారు. అయితే నవంబరు

మూడో వారంలో పడిపోయిన పత్తి ధరలు రెండు నెలలు గడుస్తున్నా పెరిగిన దాఖలాలు లేవు. మరో నెల రోజులదాకా పెరిగే పరిస్థితులు కనిపించడం లేదని మార్కెటింగ్‌శాఖ అధికారులు చెబుతున్నారు. దీంతో ఇంట్లో పత్తి నిల్వ ఉంచుకోలేక రైతులు, పత్తి ప్రాసెసింగ్ పనులతో కళకళలాడాల్సిన జిన్నింగ్ మిల్లులు వెలవెలబోతున్నాయి.

ఈ ఏడాది ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఆశించినంత దిగుబడి రాలేదని, ఎకరా సాగుకు రూ.20వేల దాకా పెట్టుబడి అయిందని రైతులు వాపోతున్నారు. ధర పెరుగుతుందన్న ఆశతో రెండు నెలలుగా ఇంట్లోనే పత్తిని నిల్వ చేసినా సానుకూల పరిస్థితులు ఏర్పడి ధర పెరగడంలేదని వాపోతున్నారు. ప్రస్తుతం ఉన్న రేటుకు అమ్ముకుంటే ఏ మాత్రం గిట్టుబాటు కాదని, ఆరు నెలలు కష్టపడి సాగు చేసిన కష్టం బూడిదలో పోసినట్లేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ.10వేలకు మించి ధర పలికితేనే పెట్టిన పెట్టుబడులు అయినా వస్తాయని స్పష్టం చేస్తున్నారు.

# అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా కంటి వెలుగు- ఎమ్మెల్యే రమేష్ బాబు



రాజన్న సిరిసిల్ల, జనవరి 27: (నేటినిజం ప్రతినిధి): అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఎంతో ముందు చూపుతో కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించడం జరిగిందని వేములవాడ ఎమ్మెల్యే చెలిమినేని రమేష్ బాబు అన్నారు. పట్టణంలోని 11వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండో విడతగా ఇప్పుడు పెద్ద ఎత్తున తెలంగాణ రాష్ట్రం మొత్తం తీసుకున్నటువంటి ఈ కార్యక్రమం మరీ అత్యంత పేదలకు వారి ఇంటి ముందు పరీక్షలు నిర్వహించడం అనేది దేశంలో ఎక్కడ జరగదు ఇంత గొప్ప కార్యక్రమాన్ని మరి 800 కోట్ల రూపాయల ఖర్చు తోటి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నదని ఇక్కడ ఉన్నటువంటి వార్డు ప్రజలు ఈ కార్యక్రమాన్ని తప్పకుండా ఉపయోగించుకోవాలని కోరారు. కాబట్టి మన వేములవాడ లో ఉన్నటువంటి పాలకవర్గం కావచ్చు ప్రముఖులు కావచ్చు ఇక్కడ పట్టణంలో మన కార్యక్రమం మన రాష్ట్రంలో మన పట్టణం బాగుపడాలనేటువంటి అంకితభావంతో కృషి చేస్తున్నారు. కాబట్టి మౌలికమైనటువంటి వసతుల కొరకు ఇంకా నిధులు అవసరం అని తెలుసు అయితే మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లామని వారు సానుకూలంగా స్పందించారని అన్నారు. అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ మీడియట్ విద్యార్థినీ విద్యార్థుల కు వేములవాడ నియోజకవర్గంలోని దాదాపు 3000 మంది పిల్లలందరికీ టాబ్లెట్ (మినీ కంప్యూటర్) లను ఇక్కడ కూడా పంపిణీ చేసే కార్యక్రమం త్వరలోనే వున్నదని అన్నారు. వేములవాడ పట్టణంలో పేదలందరికి జాగా లేని వారికి డబుల్ బెడ్ రూమ్ మరియు ఎవరి జాగాల వారు ఇల్లు కట్టుకుంటే వారికే 3లక్షలు ఇచ్చే కార్యక్రమం అసెంబ్లీ సమావేశాల అనంతరం ప్రారంభం కాబోతున్నాదని అన్నారు. నిజమైనటువంటి పేదలకు అధికారుల సహకారం తీసుకొని అత్యంత పారదర్శకంగా ఆ కార్యక్రమం చేయడం జరుగుతుందని అన్నారు. పట్టణంలో 1600 ఇండ్లు అవసరం ఉన్నాయని అయితే మొదటి విడుత కింద 800 మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. స్టేడియం, సినారె భవనాలు త్వరలో టెండర్లు పిలిచి ప్రారంభిస్తామన్నారు బద్దీ పోచమ్మ దేవాలయం కొరకు చుట్టువున్న స్థల సేకరణ కొరకు 18కోట్లు నిర్వాసితులకు నష్ట పరిహారం ఇచ్చి స్థల సేకరణ చేయడం జరిగిందని అక్కడ గొప్పగా 15 కోట్ల రూపాయలతో బోనాల మండపం కట్టపోతున్నామని ఆ బోనాల మంటపంలో ఒక మహిళ బోనం ఎత్తుకొని అన్ని సౌకర్యాలతో అమ్మవారు దర్శనం చేసుకునేలా ప్రణాళికలు సిద్ధమయ్యాయని అన్నారు. దేవాలయ గుడి చెరువులో కోల్పోయిన వారికి కూడా 30 ఎకరాలకు 30 కోట్లు ఇచ్చామని అభివృద్ధి లో ఎవరికీ నష్టం కలగకూడదనే ముఖ్య ఉద్దేశ్యంతో పని చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు , వైస్ చైర్మన్ మధు రాజేందర్ , కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ రాహుల్ హెగ్డేకి ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది..




రాజన్న సిరిసిల్ల, జనవరి 27: (నేటినిజం ప్రతినిధి): శుక్రవారం సాయంత్రం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో బదిలీపై వెళ్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే నూతన ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ ఫెవరేల్ పరేడ్ ఏర్పాటు చేసి పోలీసు ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొని ఘనంగా విడ్కోలు పలికారు..ఈ సందర్భంగా రాహుల్ హెగ్డే మాట్లాడుతూప్రజా శాంతి కోసం రాజీపడకుండా తనతో పాటు తన ఆదేశాల ప్రకారం క్రమశిక్షణ తో, అంకితభావంతో సమిష్టిగా కృషి చేసినందుకు

హోం గార్డ్ ఆఫీసర్స్ నుండి ఉన్నత అధికారుల వరకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 5 సంవత్సరాలపాటు జిల్లాలో లో పని చేసే అవకాశం రావడం సంతోషాన్ని ఇచ్చిందని, సమర్థవంతంగా పనిచేసిన మధుర స్మృతులతో బదిలీ పై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలందిస్తే గుర్తింపు పొందుతారని, పోలీస్ అధికారులు సిబ్బంది రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు.ప్రజలు ప్రశాంతమైన జీవనంలో ఉండేందుకు చట్ట పరిధిలో తన వంతు పూర్తి స్థాయిలో బాధ్యత నిర్వహించానని అన్నారు.జిల్లాల ప్రజలకు ఇతర ప్రభుత్వ శాఖల అధికారుల కు మీడియా మిత్రులకు అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.

# భారత్‌కు వందకుపైగా చీతాలను అందించనున్న దక్షిణాఫ్రికా

కేప్‌టౌన్, జనవరి 27: దేశంలో అంతరించిపోతున్న చీతాల సంఖ్య మరింత పెరగనుంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా పరుగెత్తే జంతువులుగా పేరొందిన చీతాలు భారత్‌లో అంతరించిపోయి ఐదు దశాబ్దాలకు పైగా అవుతున్నది. అయితే వాటిని దేశంలో మళ్లీ పరిరక్షించాలనే ప్రయత్నంలో భాగంగా గతేడాది సెప్టెంబర్ 17న నమీబియా నుంచి ఎనిమిది చీతాలను దేశానికి తీసుకొచ్చారు. ప్రస్తుతం అవి మధ్యప్రదేశ్‌లోని కూనో నేషనల్ పార్క్‌లో ఉన్నాయి. తాజాగా వందకుపైగా చీతాలను అందించేందుకు దక్షిణాఫ్రికా ముందుకువచ్చింది. వచ్చే పదేండ్లలో వీటిని భారత్‌కు తరలించనున్నారు. ఈ మేరకు భారత్‌తో దక్షిణాఫ్రికా ఒప్పందం కుదురుకున్నది.

మొదటి విడుతలో భాగంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో 12 చీతాలను భారతకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని దక్షిణాఫ్రికా ఎన్విరాన్‌మెంట్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. ఏటా 12 చీతాల చొప్పున రానున్న 8 నుంచి 10 ఏండ్లలో వారీగా పంపిస్తామని వెల్లడించింది.

తొలి విడతలో ప్రధాని మోదీ పుట్టిన రోజు సందర్భంగా గత సెప్టెంబర్ 17న ఎనిమిది చీతాలను నమీబియా నుంచి తెప్పించిన సంగతి తెలిసిందే. మధ్యప్రదేశ్‌లోని కూనో నేషనల్ పార్క్‌లో వాటిని వదిలిపెట్టారు. ప్రస్తుతం తెచ్చే చీతాలను కూడా అదే పార్కులో విడిచిపెట్టనున్నారు. ప్రపంచంలోని మొత్తం చీతాల్లోని సగం నమీబియా, దక్షిణాఫ్రికా, బోట్స్‌వానా దేశాల్లోనే ఉన్నాయి. అత్యధికంగా నమీబియాలోని అడవుల్లో చీతాలు నివసిస్తున్నాయి. కాగా, దక్షిణాఫ్రికాలో అనేక ప్రాంతాలలో చీతాలు కనిపిస్తాయి. అడవులు, ప్రైవేటు వ్యక్తులతోపాటు ప్రభుత్వ సంరక్షణలోని అటవీ ప్రాంతాల్లోనూ చీతాలు ఉన్నాయి. భారత్‌కు తీసుకొస్తున్న చీతాల్లో చాలావరకు ప్రభుత్వ సంరక్షణ కేంద్రాల్లో గడుపుతున్నవే కావడం విశేషం. వీటిని చాలా జాగ్రత్తగా అధికారులు చూసుకుంటున్నారు. దక్షిణాఫ్రికాలో 50కిపైగా కనిపించే నేషనల్ పార్కుల్లో మొత్తంగా 500 చీతాలు ఉన్నాయి.

# ఆర్టీఐ ఆక్టివిస్ట్‌ను బెదిరించడం హేయమైన చర్య..కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా..



రాజన్న సిరిసిల్ల, జనవరి 27: (నేటినిజం ప్రతినిధి): ఆర్టీఐ పెట్టినందుకు చంపుతానని బెదిరివ్వడం హేమమైనా చర్య అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొండాపూర్ గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షులు,కౌన్సిల్ ఆఫ్ సిటిజన్ రైట్స్ మెంబర్ నేవూరి రత్నాకర్ ఇటీవల కొండాపూర్ గ్రామంలో అవినీతి జరిగిందని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయగా, అవినీతి నిరూపణ కాగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కొండాపూర్ గ్రామ సర్పంచ్ దేవయ్య, ఉపసర్పంచ్ రవీందర్, చెక్ పవర్ ను మండల ఎం పి ఓ కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఇది ఓర్చుకోలేని సర్పంచ్ దేవయ్య రత్నాకర్ ను గ్రామపంచాయతీ ఆవరణలోకి పిలిచి 25 లక్షల కుంభకోణాన్ని నువ్వు బయట పెడతావా లేదా చంపేయమంటావని బెదిరింపులకు గురి చేశాడని బాధితుడు పేర్కొన్నాడు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా చేస్తున్న మల్యాల దేవయ్యను ఖండిస్తూ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం ఏర్పరిచి ఖండించారు. దేవయ్య పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చందనగిరి గోపాల్, కచ్చకాయల ఎల్లయ్య, లక్ష్మారెడ్డి, మాంధాల లింబయ్య, పెంతాల శ్రీనివాస్ ,సదానందం, వంగపల్లి దేవరాజు, దర్ర రవి యాదవ్ ,మహేందర్ ఉన్నారు..

# ఒక టీంగా పనిచేసి చక్కని ఫలితాలను అందిద్దాం:జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## - ఏదైనా సమస్య ఉంటే తనను కలవవచ్చు




రాజన్న సిరిసిల్ల, జనవరి 27: (నేటినిజం ప్రతినిధి): మన మందరం ఒక జట్టుగా పనిచేసి రాజన్న సిరిసిల్ల జిల్లాకు చక్కని ఫలితాలను అందిద్దామని జిల్లా ఎస్పీ అధికారులకు,సిబ్బందికి సూచించారు. జిల్లా ఎస్పీ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహించే వివిధ పోలీస్ విభాగాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఇందులో భాగంగా జిల్లా కార్యాలయములోని ఆర్మూడ్ రిజర్వ్ విభాగంతో పాటు హోంగార్డ్స్ ,యం.టి.,కమాండ్ కంట్రల్, బాంబ్ డిస్పోజల్ విభాగం,ట్రాఫిక్ కౌన్సిలింగ్ సెంటర్, కంట్రోల్ రూం,డాగ్ స్కాడ్,ఆర్.ఐ, కన్స్యూమర్ స్టోర్స్, అదనపు డిసిపిలు, ఇతర పోలీస్ అధికారుల కార్యాలయాలను అధికారులతో కల్సి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది మరియు వారు నిర్వర్తిస్తున్న విధులను జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులను అడిగితెలుసుకున్నారు.

అనంతరం ఆర్మూడ్ రిజర్వ్ విభాగం సిబ్బందితో ఎస్పీ ముచ్చటిస్తూ సిబ్బందికి ఏదైనా సమస్యతో వుంటే ఎప్పుడైనా తనను కలుసుకోవచ్చని లేదా సంక్షిప్త మేసేజ్ ద్వారా కూడా తమ సమస్యను తెలియజేసుకోవచ్చని. ముఖ్యంగా సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని,అదే విధంగా,సిబ్బంది సంక్షేమంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తాని,ముఖ్యంగా సిబ్బందికి విశ్రాంతి కల్పించడంతో పాటు వారు తెలియజేసే సమస్యలపై స్పందిస్తానని, రానున్న రోజుల్లో మీారందరిని కలసి ప్రత్యేకంగా సమావేశమవుతామని ఎస్పీ తెలియజేసారు.ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐ లు కుమారస్వామి, రజినీకాంత్, యాదగిరి, ఆర్.ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది,ఉన్నారు..

# దేశంలో దళితులు.. ముస్లింలపై బిజెపి..సంఘ్ పరివార్ సాంస్కృతిక దాడి చేస్తోంది

**దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను కాలరాస్తోంది**

**-ధరించే దుస్తులపై, తినే ఆహారంపై, సాంస్కృతిక అంశాలపై దేశంలో ఆంక్షలు సిగ్గుచేటు**

**-ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ వ్యాఖ్యలు**




కరీంనగర్, జనవరి 27: (నేటినిజం ప్రతినిధి): నాడు బ్రిటిష్ ప్రభుత్వ చేతిలో, నేడు సంఘ్ పరివార్, బిజెపి ప్రభుత్వంలో భారతదేశం బందీగా అయిందని.. సంఘపరివార్, బిజెపిల నుండి దేశాన్ని విముక్తి చేయడానికి..2024లో బిజెపిని చిత్తుగా ఓడించాలని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు.

నగరంలోని ఎంఐఎం కార్యాలయం దారుస్సలామ్ లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ప్రఖ్యాత మక్కా నగరంలోని క్లాక్ టవర్ సెక్రటరీ అబూబకర్ అక్బర్ జాతీయ పతాకాన్ని దారుస్సలాం లో ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంచారు. దేశ ప్రజలు ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దేశంలో ముందంజలో ఉండాలని అల్లాహ్ ను ప్రార్థించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎంతోమంది ముస్లింలు తమ ప్రాణాలను ఎదురొడ్డి పోరాడి అమరులయ్యారని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మౌలాన అబుల్ కలాం ఆజాద్ వంటి మహనీయులు రూపొందించిన రాజ్యాంగాన్ని పరిగణలోకి తీసుకోకుండా బీజేపీ ప్రభుత్వం..సంఘ్ పరివార్ తన సొంత ఎజెండాగా మార్చే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అమరుల త్యాగాల ఫలితంగా సిద్ధించినటువంటి స్వాతంత్రాన్ని, దేశ ప్రజలకు రాజ్యాంగ హక్కులు కల్పించినటువంటి గణతంత్ర్యాన్ని బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. రాజ్యాంగాన్ని రచించి 73 సంవత్సరాలు పూర్తయినప్పటికీ నేటికి దళితులు, ముస్లింలు దేశంలో స్వేచ్ఛ వాయువులు పీల్చుకోలేకపోతున్నారని దుయ్యబట్టారు. ధరించే దుస్తులపై, తినే ఆహార పదార్థాలపై దళితులకు దేవాలయాల ప్రవేశం పై, అణగారిన వర్గాలపై అణిచివేత వంటి ఎన్నో ఆంక్షలు సవాళ్లు దేశంలో పౌరులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి బీజెపి ఈదేశాన్ని హిందుత్వ కేంద్రంగా మార్చాలని చూస్తుందా అని ప్రశ్నించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అంతర్గత విషయాల్లో బిజెపి ప్రభుత్వం జోక్యం తగదన్నారు. దేశంలో దళిత, ముస్లింలపై సాంస్కృతిక దాడి జరుగుతోందని, బిజెపి కుట్రలను, ముక్తకంఠంతోతో ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. సీఎం కెసిఆర్..ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీల సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని విధాల సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని, తెలంగాణలో దళితులకు ముస్లింలకు బీసీలకు అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించడంతోపాటు, సామాజిక న్యాయం జరుగుతోందని కేసీఆర్ సేవలు శ్లాఘనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ లు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ఇబ్రహీం బియబాని, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, కార్పొరేటర్లు ఫిరోజ్ అఖీల్, ఆతిన, అలిబాబా, అజర్ దబీర్, డివిజన్ల అధ్యక్షులు కాజమ్ అలీఖాన్, ఎండి.సాజిద్, అన్నేమల్ల సురేష్, సుధాకర్, అహ్మద్, అద్దు, ఫసియుద్దీన్ ఖాలీద్, ఫసి అహ్మద్ ఖాన్, వివిధ డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.

# గ్యారెంటీడ్ రిటర్న్ ప్లాన్‌లో పెట్టుబడి పెట్టడం ద్వారా అత్యధికంగా 7.5% రాబడులు

హైదరాబాద్, జనవరి 27:సరైన పెట్టుబడి పథకం అయితే అత్యధిక రాబడులను అందించడంతో పాటుగా పన్ను ప్రయోజనాలను సైతం అందిస్తుంది. తద్వారా మీారు ద్రవ్యోల్బణ పరిస్థితిలను అధిగమించడంతో పాటుగా మీ కొనుగోలు శక్తిని సైతం కొంతకాలానికి మెరుగు పరుచుకోవచ్చు."గ్యారెంటీడ్ రిటర్న్ ప్లాన్‌లో వినూత్న అంశమేమిటంటే ఇవి రిస్క్ ఫ్రీ రాబడులను మార్కెట్ ఒడిదుడుకులతో సంబంధం లేకుండా అందిస్తాయి. అత్యధిక, పన్నురహిత మరియు పెట్టుబడులపై గ్యారెంటీడ్ రాబడులు ఈ ప్లాన్‌కు మదుపరుల నడుమ అత్యంత ప్రాచుర్యం కల్పించాయి. నూతన తరపు ప్లాన్స్‌లో రాబడులు 7.5%గా ఉంటాయి. దీర్ఘకాలపు సంపద సృష్టిలో ఇది ఆకర్షణీయంగా ఉంటుంది. మరీ ముఖ్యంగా మార్కెట్‌లో సంప్రదాయపరంగా లభించే పెట్టుబడి అవకాశాలతో పోలిస్తే ఇది ఆకర్షణీయంగా ఉంటుంది. ఈ ప్రొడక్ట్‌లోని జీవిత భీమా అంశం కేవలం పన్ను ఆదా చేయడంతో పాటుగా ఆధారపడిన వారికి రక్షణ సైతం అందిస్తుంది. ఈ ఫీచర్ల గ్యారెంటీడ్ రిటర్న్ ప్లాన్స్‌ను సమగ్రమైన పెట్టుబడి అవకాశంగా మారుస్తుంది" అని వివేక్ జైన్, హెడ్? ఇన్వెస్ట్‌మెంట్స్, పాలసీబజార్ డాట్ కామ్ అన్నారు. ఎఫ్‌డీ, ఆర్‌డీ మరియు పీపీఎఫ్‌లతో పోలిస్తే గ్యారెంటీడ్ లేదా ఫిక్స్‌డ్ రిటర్న్ ప్లాన్స్ వల్ల కలిగే ప్రయోజనాలు: గ్యారెంటీడ్ రిటర్న్ ప్లాన్స్‌ను ఎఫ్‌డీలతో పోల్చినప్పుడు : ఎఫ్‌డీలలో పెట్టుబడులను పెద్దమొత్తం లో పెట్టాల్సి ఉంటుంది. ఇన్వెస్ట్‌మెంట్ కాలంలో ఇన్వెస్టర్ మరణించిన ఎడల పెట్టుబడిపై ప్రభావం ఉండదు.

కానీ ప్రీ మెచ్యూర్ విత్‌డ్రాయల్ చేస్తే ఎఫ్‌డీ వడ్డీలపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది. నామినీ లేదా ఆధారపడిన వ్యక్తులు అతి తక్కువ రాబడులను పొందు తారు.గ్యారెంటీడ్ రిటర్న్ ప్లాన్స్ తో ఆర్‌డీలను పోలిస్తే : పీరియాడిక్ ప్రీమియం చెల్లింపులు, గ్యారెంటీడ్ లేదా ఫిక్స్‌డ్ రిటర్న్ ప్లాన్స్ ఆర్‌డీల్లాగానే ఉంటాయి. అయితే ఆర్‌డీల్లో ఒకవేళ ఇన్వెస్టర్ చనిపోతే పెట్టుబడు లు ఆగిపోతాయి. తద్వారా మెచ్యూరి టీ విలువ కూడా తక్కువగా వస్తుంది. మరోవైపు భీమా కవరేజీ కారణంగా, గ్యారెంటీడ్ లేదా ఫిక్స్‌డ్ రిటర్న్ ప్లాన్ ఎలాంటి పన్ను భారం లేకుండా పూర్తి మెచ్యూరిటీ విలువ అందిస్తుంది. గ్యారెంటీడ్ రిటర్న్ ప్లాన్స్‌తో పీపీఎఫ్ లను పోల్చినప్పుడు : సాధారణంగా ఎఫ్‌డీ, ఆర్‌డీ రేట్లతో పోలిస్తే పీపీ ఎఫ్‌లు ఎక్కువ వడ్డీ రేటు అందిస్తాయి. గ్యారెంటీడ్ లేదా ఫిక్స్‌డ్ రిటర్న్ ప్లాన్స్ ఇప్పుడు ఈఈఈ ట్యాక్స్ హోదాను పీపీఎఫ్‌లా ఆస్వాదిస్తున్నాయి. కొన్ని ప్లాన్స్‌లో ఎఫ్‌డీలు, ఆర్‌డీల కంటే అత్య ధిక రేట్లు వస్తాయి.

# లిక్కర్ పాలసీ ఈడీ కేసులో శరత్‌చంద్రారెడ్డి కి రౌస్ అవెన్యూ కోర్టు మధ్యంతర బెయిల్

న్యూ ఢిల్లీ జనవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: లిక్కర్ పాలసీ ఈడీ కేసులో నిందితుడు శరత్‌చంద్రారెడ్డి కి రౌస్ అవెన్యూ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. రూ.2 లక్షల పూచికత్తుపై జస్టిస్ నాగ్ పాల్ ధర్మాసనం 14 రోజుల బెయిల్ మంజూరు చేసింది. నానమ్మ అంత్యక్రియలలో కర్మకాండలు జరపాల్సిన నేపథ్యంలో మధ్యంతర బెయిల్ ఇచ్చింది.జనవరి 25వ తేదీ సాయంత్రం శరత్ చంద్రారెడ్డి నానమ్మ చనిపోయారు. ఆమె అంత్యక్రియలు, కర్మకాండల కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రెండు వారాల బెయిల్ ఇవ్వాలని శరత్ తరపు న్యాయవాది కోర్టుకు విజ్ఞప్తి చేశారు. శరత్ తండ్రి విదేశాల్లో ఉండేవారని, నానమ్మ దగ్గరే శరత్ పెరిగారని, ఆమె చివరి కోరిక మేరకు నానమ్మ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు శరత్‌ను అనుమతించాలని కోరారు. అయితే గతంలో సుప్రీంకోర్టు తీర్పులను అనుసరించి శరత్ చంద్రారెడ్డికి బెయిల్ ఇవ్వాల్సిన అవసరం లేదని ఈడీ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరువైపు వాదనలు విన్న రౌస్ అవెన్యూ న్యాయస్థానం.. మానవతా దృష్ట్యా ఆలోచించి ఈ మేరకు మధ్యంతర బెయిల్ ఉత్తర్వులు ఇచ్చింది.

## 55 మంది ప్రయాణికులను బస్సులో వదిలేసి వెళ్లిన గోఫస్ట్ విమానం.. రూ.10 లక్షల జరిమానా

న్యూఢిల్లీ, జనవరి 27:గోఫస్ట్ ఎయిర్‌లైన్‌కు చెందిన ఒక విమానం 55 మంది ప్రయాణికులను బస్సులో వదిలేసి వెళ్లిపోయింది. ఈ సంఘటనపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారం ఆ సంస్థకు రూ.10 లక్షల జరిమానా విధించింది. ఈ నెల 9న ఉదయం 6.30 గంటలకు గోఫస్ట్ ఎయిర్‌లైన్‌కు చెందిన జీ8 116 విమానం బెంగళూరులోని కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి టేకాఫ్ అయ్యింది. అయితే బోర్డింగ్ పాస్‌లు ఉండి, బ్యాగులు చెక్ ఇన్ చేసిన నాలుగు బస్సుల్లో ఒక బస్సులోని 55 మంది ప్రయాణికులు ఎక్కకుండానే ఆ విమానం వెళ్లిపోయింది.

కాగా, ఈ విషయం తెలుసుకున్న డీజీసీఏ, గోఫస్ట్ ఎయిర్‌లైన్‌కు నోటీస్ పంపింది. ఈ సంఘటనతోపాటు పలు నిబంధనల ఉల్లంఘనపై వివరణ కోరింది. విమానంలోకి ప్రయాణీకులను ఎక్కించే విషయంలో టెర్మినల్ కోఆర్డినేటర్, కమర్షియల్ సిబ్బంది, విమాన సిబ్బంది మధ్య సరైన కమ్యూనికేషన్, సమన్వయం లేకపోవడంపై డీజీసీఏ ఆగ్రహం వ్యక్తం చేసింది.

## అమెరికన్ ఎక్స్‌ప్రెస్ బ్యాంకింగ్ కార్పొరేషన్, ఇండియా హెడ్‌గా అనురాగ్ గుప్తా



హైదరాబాద్, జనవరి 27:అమెరికన్ ఎక్స్‌ప్రెస్ బ్యాంకింగ్ కార్పొరేషన్, భారతదేశంలోని వైస్ ప్రెసిడెంట్ హెడ్‌గా అనురాగ్ గుప్తా నియామకాన్ని ప్రకటించింది, దీని ద్వారా కొనుగోలు నెట్‌వర్క్ కార్డ్‌ల జారీ రెండింటినీ తీసుకువచ్చింది. . అనురాగ్ తన కొత్త పదవి లో అమెక్స్ వ్యాపారి కవరేజీని మరియు భారతదేశంలో బ్యాంక్ భాగస్వామ్యాల ద్వారా అమెరికన్ ఎక్స్‌ప్రెస్ కార్డ్‌లను జారీ చేసే నెట్‌వర్క్‌ను విస్తరించే బాధ్యతను పొందాడు. తన నియామకం గురించి మాట్లాడుతూ అనురాగ్ గుప్తా, " నాకు ఈ అవకాశం వచ్చినందుకు సంతోషిస్తున్నాను. భారతదేశం డిజిటల్ చెల్లింపులలో అపూర్వమైన వృద్ధిని సాధిస్తోంది, నేను దేశంలో అవకాశాల కోసం ఎదురు చూస్తున్నాను.. కొనుగోలు జారీ చేసే వైపు రెండింటిలోనూ మార్కెట్‌లో మా పరిధిని విస్తరింప జేస్తున్నాను. మా ప్రస్తుత భాగస్వాములతో సంబంధాలను మరింతగా పెంచుకోవడం, పోర్ట్‌ఫోలియోలను మరింత చొచ్చుకుపోయేలా చేయడం, కొత్త ఉత్పత్తులను ప్రారంభించడం దీనికి తోడు వాటాదారులందరికీ మరింత పరిమాణాన్ని అందించడంపై నేను పని చేస్తాను అని అన్నారు. అనురాగ్ 18 సంవత్సరాలుగా అమెరికన్ ఎక్స్‌ప్రెస్‌లో భాగంగా భారతదేశంలో మరియు ఇతర ప్రపంచ మార్కెట్‌లలో వివిధ వ్యాపారాలు, విధులు మరియు పాత్రలలో పని చేశాను. అని అనురాగ్ గుప్తా వెల్లడించ్చారు.

# డాక్టర్ ప్రదీప్ చిట్టుమల్లకు.. సిటిజన్ హాస్పిటల్ వసీంలకు జమియతుల్ ఉలేమా ఆత్మీయ సత్కారం




కరీంనగర్, జనవరి 27: (నేటినిజం ప్రతినిధి): భారత 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలో కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సమాజ సేవలో నిమగ్నమై.. సామాజిక రంగాల్లో రాణించిన వారికి జమియతుల్ ఉలేమా హింద్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం చేశారు. నగరంలోని కోర్టు చౌరస్తాలోని ప్రముఖ లైఫ్ లైన్ ఆసుపత్రి అధినేత డాక్టర్ ప్రదీప్ కుమార్ చిట్టుమల్లకు, సిటిజన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ వసీంకు ద బెస్ట్ సోషల్ ఆక్టివిస్ట్ అవార్డును అందజేశారు. జమియతుల్ ఉలేమా జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఏతేమాదుల్ హఖ్, ఆర్ అండ్ బి కాంట్రాక్టర్ మహమ్మద్ కమాలొద్దిన్, ఎండి వసీం, డాక్టర్ ప్రదీప్ కుమార్ లకు శాలువా కప్పి మెమెంటో తో ఆత్మీయ సత్కారం చేశారు. డాక్టర్ ప్రదీప్ కుమార్ సూచనల మేరకు మహమ్మద్ వసీం సిటిజన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నగరంలోని పలు డివిజన్లలో ఒక ఏడాదిలో 20కి పైగా ఉచిత మెడికల్ హెల్త్ క్యాంపులు, కరోనా రెండు దశల్లో విలయతాండవం చేసిన సమయం లో ఆక్సిజన్ కాన్సాటేటర్లు ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు వివిధ రకాల రోగ నిర్ధారణ స్కానింగ్ వంటి పరీక్షల్లో పేద ప్రజలకు యాభైశాతం ఫీజు రాయితీ కల్పించి, కార్పొరేట్ ఆసుపత్రుల్లో యాభై శాతం రాయితీపై వైద్య సేవలు అందించి నగర ప్రజల మన్ననలు పొందారు. ప్రస్తుతం సిటిజన్ హాస్పిటల్ ద్వారా సేవలను అందిస్తున్నారు. భవిష్యత్ లో వీరిద్దరూ సేవా రంగంలో మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.

# జిల్లా కలెక్టరు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న జిల్లా ఎస్పీ పి ఆర్ ఓ



రాజన్న సిరిసిల్ల, జనవరి 27: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ పిఆర్‌ఓగా విధులు నిర్వహిస్తున్న తిరుపతి74 వ గణతంత్ర దినోత్సవంలో వేడుకలు సంద ర్భం గా ప్రశంసా పత్రాన్ని కలెక్ట రు అను రాగ్ జయంతి ప్రశంస పత్రం గురువారం అందజేశారు. అంకిత భావంతో పనిచేస్తున్న సేవలను గుర్తించి ఈ ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, ఎస్పీ కార్యాలయ సిబ్బంది అభినందనలు.

# నూతనంగా ప్రారంభించిన విజేత హాస్పిటల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే రమేష్ బాబు



రాజన్న సిరిసిల్ల, జనవరి 27: (నేటినిజం ప్రతినిధి): గ్రామీణ ప్రాంత ప్రజలతో పాటు పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుండా అధునాతన అన్ని రకాల వైద్య సౌకర్యాలతో వేములవాడ పట్టణంలో నూతనంగా ప్రారంభించిన విజేత ఆర్థో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఎమ్మెల్యే రమేష్ బాబు శుక్రవారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి సందర్శించారు. దినదిన అభివృద్ధి చెందుతున్న పట్టణంలో హైదరాబాద్, కరీంనగర్ లాంటి నగరాల్లో లభించే వైద్య సౌకర్యాలతో కూడిన ఆస్పత్రి వేములవాడ లో ఏర్పాటు చేయటం పై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు 24 గంటల పాటు అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆసుపత్రి నిర్వాహకులకు సూచించి వారిని ప్రత్యేకంగా ఎమ్మెల్యే అభినందించారు.

అనంతరం ఆసుపత్రి నిర్వహకులు ఎమ్మెల్యేను శాలువా లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, కౌన్సిలర్లు ఇప్పపూల అజయ్, బి ఆర్ ఎస్ నాయకులు పొలాస నరేందర్, పుల్కమ్ రాజు, గూడవారి మధు, తదితరులు పాల్గొన్నారు..

# డైమండ్ బెల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డులు దక్కించుకున్న మహీంద్రా విద్యార్థులు



హైదరాబాద్, 24 జనవరి 2023: ప్రతిష్టాత్మకమైన డైమండ్ బెల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ డిసెంబర్ 2022లో మహీంద్రా యూనివర్శిటీకి చెందిన విద్యార్థులు బహుళ అవార్డులను పొందారు. ఫిల్మ్ ఫెస్టివల్‌లో మహీంద్రా విశ్వవిద్యాలయం నుండి అనిరుద్ధ శ్రీహరి, ప్రణవ్ బళ్లారి, యుగేష్ కట్టా, సాత్విక్ మంగిపూడి, హేమల్ తుమ్మపూడి, రోహన్ రెడ్డి, ప్రభాత్ రెడ్డి, ధృవ్, వరుణ్ ఐమన్‌లు విజేతలుగా నిలిచారు. విద్యార్థులు తమ క్యాంపస్ క్రియేషన్స్ క్లౌడ్స్ ఆఫ్ ఆగస్ట్ మరియు తను అను కోసం గుర్తింపు పొందారు. ఈ రెండు అవార్డుల షార్ట్ ఫిల్మ్‌ల చిత్రీకరణ పూర్తిగా మహీంద్రా యూనివర్సిటీ క్యాంపస్‌లో జరిగింది.ఆగస్ట్ ఆఫ్ క్లౌడ్స్ కోసం ఉత్తమ భారతీయ షార్ట్ ఫిల్మ్‌గా విద్యార్థులు స్పెషల్ జ్యూరీ అవార్డును గెలుచుకోగా, తను అను రూపొందించినందుకు ఉత్తమ విద్యార్థి షార్ట్ ఫిల్మ్ కి అత్యుత్తమ అచీవ్‌మెంట్ అవార్డుకు విద్యార్థులు విజేతలుగా ప్రకటించారు. మహీంద్రా విశ్వవిద్యాలయం నాణ్యమైన విద్యను అందించడానికి అంకితం చేయబడిన భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న మల్టీడిసిప్లినరీ విద్యా సంస్థలలో ఒకటి. అందరికీ నాణ్యమైన విద్య సరైన పునాదిని నిర్ధారించే లక్ష్యంతో విశ్వవిద్యాలయం రూపొందించబడింది. పరిశ్రమ అనుభవజ్ఞుల అధ్యాపకులతో పాటు విశ్వవిద్యాలయం తరగతి మౌలిక సదుపాయాలను ఉత్తమంగా అందిస్తుంది. మహీంద్రా విశ్వవిద్యాలయం సైన్స్, టెక్నాలజీ లిబరల్ ఆర్ట్స్‌లో పరిశోధన, అభివృద్ధి ఉన్నత అభ్యాసానికి సంబంధించిన ప్రపంచ డైనమిక్స్‌లో ప్రముఖ సంస్థగా మారడానికి ప్రయత్నిస్తోందని సంస్థ విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.